## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136

RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:275 | గురువారం మే 07, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00

# మీ దగ్గర మ్యాజిక్ నంబర్ లేదుగా:

## విజయ్‌తో గవర్నర్..!



తమిళనాడులో తదుపరి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు టీవీకే అధినేత విజయ్ గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్‌ను కలిశారు. కాంగ్రెస్ ఇచ్చిన మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి అనుమతి కోరారు. అయితే విజయ్ చూపించిన సంఖ్యాబలంపై గవర్నర్ సంతృప్తి వ్యక్తం చేయలేదు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి టీవీకేకు ఇంకా తగినంత సంఖ్యాబలం లేదని ఆయన భావిస్తున్నట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఈ విషయాన్నే ఆయన విజయ్‌తో చర్చించినట్లు.. 118 సభ్యులు సమకూరిన అనంతరమే రావాలని సూచించినట్టు వార్తలు వస్తున్నాయి.తమిళనాడులో అసెంబ్లీ స్థానాల సంఖ్య 234 కాగా.. 108 చోట్ల గెలిచి టీవీకే అతిపెద్ద పార్టీగా అవతరించింది. కానీ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయాలంటే కావాల్సిన ఎమ్మెల్యేల సంఖ్య 118. కాంగ్రెస్‌కు ఐదు సీట్లతో పాటు విజయ్ గెలిచిన రెండు సీట్లలో ఒకదాన్ని మినహాయిస్తే.. సంఖ్య 112కు పెరిగింది. దీంతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి టీవీకేకు మరో ఆరుగురి మద్దతు కావాల్సి ఉంది. విజయ్ బృందంలోకి ఇంకా ఎవరెవరు వస్తారనే దానిపై స్పష్టత లేదు. పేజి 2లో ▶

## సంయమనం కాదు.. సమరమే:

### 'సిందూర్' చూపిన నయా భారత్..!




2లో

## తితిదే పాలక మండలి సమావేశం..

### 82 అంశాలపై చర్చ



తిరుమల: ఛైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన తితిదే పాలక మండలి సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశంలో 82 అంశాలపై చర్చించారు. తిరుమలలోని ఆళ్వార్ కూడలి నుంచి బాలగంగమ్మ కూడలి వరకు శౌచాలయాల నిర్మాణాలకు రూ.4.54 కోట్ల నిధుల మంజూరు.. పేజి 2లో ▶

## అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు..

## రూ.1.26 కోట్లు, 3 కార్లు స్వాధీనం



2లో

# రూ.2 లక్షల కోట్లు పెట్టుబడులకు ఆమోదం

### 17వ ఎస్ఐపీబీ సమావేశంలో సీఎం చంద్రబాబు





రాష్ట్రంలో భారీ పెట్టుబడులకు రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు SIPB) ఆమోదం తెలిసింది. సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన 17వ ఎస్ఐపీబీ సమావేశం జరిగింది.

ఈ సమావేశంలో రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం లభించింది. ఈ ప్రాజెక్టుల ద్వారా సుమారు 39 వేల మందికి ఉద్యోగావకాశాలు కల్పించపడనున్నాయి.

**ముఖ్యాంశాలు**

- మొత్తం పెట్టుబడులు రూ.2 లక్షల కోట్లు
- ఉద్యోగావకాశాలు 39 వేల మంది
- బహుళ రంగాల్లో అభివృద్ధి
- పెట్టుబడిదారులకు వేగవంతమైన అనుమతులు

**ఆమోదం పొందిన ప్రధాన ప్రాజెక్టులు**

| విశాఖపట్నం | సత్యసాయి జిల్లా | కడప | తిరుపతి |
|---|---|---|---|
| రిలయన్స్ సంస్థ రూ.1 లక్ష కోట్లతో భారీ డేటా సెంటర్ ఏర్పాటు | రూ.51 వేల కోట్లతో సోలార్ పవర్ ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్ | అదానీ సంస్థ రూ.12 వేల కోట్లతో హైడ్రో ఎనర్జీ పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్ట్ | రాయల్ ఎన్‌ఫీల్డ్ సంస్థ రూ.2,500 కోట్లతో మోటార్ సైకిల్ తయారీ యూనిట్ ఏర్పాటు |

"ఈ ప్రాజెక్టులకు నిర్దేశిత గడువుకు ముందే అనుమతులు ఇచ్చి రాష్ట్రాన్ని పెట్టుబడులకు బ్రాండ్‌గా తీర్చిదిద్దుతాం.
– చంద్రబాబు నాయుడు, ముఖ్యమంత్రి

# శ్రీసిటీలో క్యారియర్ ఏసీ పరిశ్రమ

### శంకుస్థాపన చేసిన మంత్రి లోకేశ్



శ్రీసిటీలో క్యారియర్ ఏసీ పరిశ్రమకు మంత్రి నారా లోకేశ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. క్యారియర్ ఏసీ తయారీ కేంద్రం భారతదేశంలోని తమ ఉత్పత్తుల్లో 80 శాతం శ్రీసిటీలో నుంచి సరఫరా చేయబోతోందని తెలిపారు. కుటుంబంలో తల్లి ప్రేమ ముందు.. ఓ తండ్రి చేసే త్యాగాలు పిల్లల కంటికి తెలియదన్నారు. అలాగే ముఖ్యమంత్రిగా చంద్రబాబు రాష్ట్ర ఆర్థిక వృద్ధికి చేసిన కృషిని కొందరు సరిగ్గా అర్థం చేసుకోరని.. అయినా కూడా ఆయన అనుకున్నది సాధిస్తారని చెప్పుకొచ్చారు. పారిశ్రామికవేత్తలకు ఏ రకమైన సేవలైనా ఒక్క వాట్సాప్ మేసేజ్‌తో చేయటానికి కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి స్పష్టం చేశారు. పేజి 2లో ▶

## రైతుల్లో అయోమయం కలిగించేలా ప్రతిపక్షాల తప్పుడు ప్రచారం: మంత్రి ఉత్తమ్



హైదరాబాద్: ధాన్యం కొనుగోళ్లపై రైతుల్లో అయోమయం కలిగించేలా ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారంతో రాద్ధాంతం చేస్తున్నాయని రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు, దిగుబడిపై భారత రాష్ట్ర సమితి అసత్య ప్రచారం చేస్తోందన్నారు. పేజి 2లో ▶

## వైద్యుల అనధికారిక సెలవులపై ప్రభుత్వం సీరియస్..



అమరావతి: ప్రభుత్వ ఆసుపత్రుల్లో క్రమశిక్షణ, రోగులకు మెరుగైన వైద్య సేవలే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. అనధికారికంగా విధులకు గైర్హాజరవుతున్న వైద్యుల పట్ల రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పేజి 2లో ▶

# కేటీఆర్ బేషరతుగా క్షమాపణ చెప్పాలి

### ప్రధాని నరేంద్ర మోదీకి ఆహ్వానం పలుకుతాం

### రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్



2లో

## బీబీనగర్ పిఏసిఎస్ చైర్మన్ గా మెట్టు శ్రీనివాస్ రెడ్డి,పాలకవర్గ సభ్యులు బాధ్యతల స్వీకరణ

**జిల్లా డీసీఓ సమక్షంలో బీబీనగర్ పిఏసిఎస్ చైర్మన్ గా బాధ్యతల స్వీకరణ**



**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**
బీబీనగర్ పిఏసిఎస్ చైర్మన్ గా మెట్టు శ్రీనివాస్ రెడ్డి మరియు పాలకవర్గ సభ్యులు ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం రోజున బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా పిఏసిఎస్ చైర్మన్ మాట్లాడుతూ బీబీనగర్ పీఏసీఎస్ నుండి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోళ్లు చేస్తూ రైతులకు సకాలంలో ఋణాలు అందించడానికి కృషి చేస్తామని తెలిపారు.రైతులకు సేవ చేయడం ఎంతో అదృష్టం అని వారికి ఎలాంటి కష్టాలు ఎదురు కాకుండా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వారి సంక్షేమమే ధ్యేయంగా పనిచేయడం జరుగుతుందని పేర్కొన్నారు.సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తూ సొసైటీని మొదటి స్థానంలో ఉంచడానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ డైరెక్టర్లు,గ్రామ రైతులు,పిఏసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# హైదరాబాద్ మెట్రో ఫేజ్-2కు ఆమోదం

మొదటిపేజీ తరువాయి

**కేంద్ర ప్రభుత్వం భాగస్వామ్యంతో ప్రాజెక్ట్**
**ఫేజ్-3కింద ఎయిర్‌పోర్ట్-ఫ్యూచర్ సిటీ కారిడార్**
**కేంద్రమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు సీఎం రేవంత్ రెడ్డి**



**వినతి**
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో సమావేశమయ్యారు. దాదాపు అరగంట పాటు భేటీ అయిన ఇరువురు నేతలు రాష్ట్రానికి సంబంధించిన వివిధ అంశాలపై చర్చించారు. మెట్రో రెండో దశకు అవసరమైన అనుమతులు మంజూరు చేయాలని ఈ సందర్భంగా సీఎం విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ మెట్రోను రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకున్నట్టు కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మెట్రో రెండో దశ డీపీఆర్‌ను వెంటనే ఆమోదించాలని, శంషాబాద్ ఎయిర్‌పోర్టు-ఫ్యూచర్ సిటీ కారిడార్‌ను ఫేజ్-3 కింద చేపట్టాలని కోరారు. ఏడు కారిడార్లతో కూడిన మెట్రో ఫేజ్-2సమగ్ర ప్రణాళికను రూపొందించి డీపీఆర్‌ను ఇప్పటికే సమర్పించామని కేంద్ర మంత్రికి సీఎం తెలియజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి హైదరాబాద్ మెట్రో ఫేజ్-2, మెట్రో ఫేజ్-3పై కేంద్ర మంత్రితో చర్చించారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ నగరంలో ప్రయాణికుల సౌకర్యార్థం మెట్రోను మరింతగా విస్తరించాల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రికి సీఎం తెలియజేశారు. హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణ సజావుగా సాగాలనే ఉద్దేశ్యంతోనే మెట్రోను రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు సీఎం వివరించారు. ప్రస్తుతం ఫేజ్-1 ప్రభుత్వం పరిధిలో ఉండడంతో విస్తరణ సులువవుతుందన్నారు. హైదరాబాద్‌లో మెట్రో రైలు నెట్‌వర్క్‌ను విస్తరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఫేజ్-2లో ఏడు కారిడార్లతో మొత్తం 122.9 కి.మీ మేర విస్తరణకు, రూ. 38,595 కోట్ల అంచనా వ్యయంతో రూపొందించిన సమగ్ర డీపీఆర్‌ను ఇప్పటికే సమర్పించామని సీఎం తెలిపారు. హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్-2 ప్రాజెక్ట్ ను భారత ప్రభుత్వం ? తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాల జాయింట్ వెంచర్ గా చేపట్టేందుకు త్వరగా ఆమోదం తెలపాలని కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నగర భవిష్యత్ అవసరాల దృష్ట్యా ఆర్జీఐ ఎయిర్‌పోర్ట్ ,భారత్ ఫ్యూచర్ సిటీ కారిడార్‌ను మెట్రో ఫేజ్-3గా చేపట్టాలని కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మెట్రో ఫేజ్-ఎఎఎ కిసంబంధించిన డీపీఆర్ ను ఇప్పటికే సమర్పించామని కేంద్ర మంత్రికి సీఎం తెలిపారు. సమావేశంలో కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ కార్యదర్శి కె.శ్రీనివాస్, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి బి.అజిత్ రెడ్డి, హెచ్ఎంఆర్ఎల్ ఎండీ సర్ఫరాజ్ అహ్మద్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (పట్టణ రవాణా) ఎన్.వి.ఎస్.రెడ్డి, ఢిల్లీ తెలంగాణ భవన్ ప్రత్యేకాధికారి సంజయ్ కుమార్, కేంద్ర ప్రభుత్వ పథకాల సమన్వయ కార్యదర్శి అద్వైత్ కుమార్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## తితిదే పాలక మండలి సమావేశం..

మొదటిపేజీ తరువాయి

శ్రీవారి ఆలయ మాడ వీధులు, రహదారులు, కూడళ్లకు 51 మంది భక్తాగ్రేసుల పేర్లు పెట్టాలని నిర్ణయించారు. గోగర్భం డ్యామ్ నుంచి ఫిల్టర్ హౌస్ వరకు రూ.6 కోట్లతో పైపు లైన్లు, రూ.44.2 కోట్లతో ఏపీకి చెందిన ఆప్కో, తమిళనాడుకు చెందిన కో ఆప్‌టెక్స్ సంస్థల నుంచి పట్టు వస్త్రాలు కొనుగోలు చేయాలని నిర్ణయించారు.
అదేవిధంగా తమిళనాడు రాష్ట్రం కోయంబత్తూరులోని జీ- స్క్వేర్ సంస్థ తితిదే పేరిట రిజిస్టర్ చేసిన 19.49 ఎకరాల స్థలాన్ని స్వాధీనం చేసుకునేందుకు పాలక మండలి సభ్యులు ఆమోదం తెలిపారు. రాష్ట్ర రాజధాని అమరావతిలోని శ్రీవారి ఆలయంలో నూతన మండపాల నిర్మాణానికి రూ.36.9 కోట్ల నిధులు మంజూరు చేయనున్నారు.

## వైద్యుల అనధికారిక సెలవులపై ప్రభుత్వం సీరియస్..

మొదటిపేజీ తరువాయి

బాధ్యతారాహిత్యాన్ని ఎంతమాత్రం సహించబోమని స్పష్టం చేస్తూ.. డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ పరిధిలోని 51 మంది వైద్యులను విధుల నుంచి శాశ్వతంగా తొలగిస్తున్నట్లు ప్రకటించారు. శాశ్వత ఉద్వాసనకు గురైన 51 మందిలో బోధనాసుపత్రులకు చెందిన అసోసియేట్ ప్రొఫెసర్లు 8 మంది, అసిస్టెంట్ ప్రొఫెసర్లు 41 మంది, ఇద్దరు ట్యూటర్లు ఉన్నారు. వీరితో పాటు మరో ముగ్గురు ప్రొఫెసర్లపై త్వరలోనే కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది.తొలగించిన వారిలో కొందరు ఏడేళ్ల నుంచి, మరికొందరు ఆరేళ్ల నుంచి విధులకు దూరంగా ఉంటూ సొంత వ్యాపకాలు సాగిస్తున్నారు. ఏపీ సివిల్ సర్వీసెస్ (కాండక్ట్) రూల్స్-1964 ప్రకారం ఏడాదికి మించి విధులకు గైర్హాజరైతే రాజీనామా చేసినట్లుగానే పరిగణించే అధికారం ప్రభుత్వానికి ఉంది. నిబంధనల మేరకు వీరికి ముందస్తుగా షోకాజ్ నోటీసులు జారీ చేసి, వివరణ ఇవ్వడానికి తగిన సమయం ఇచ్చినప్పటికీ ఎటువంటి స్పందన లేకపోవడంతో ఈ కఠిన నిర్ణయం తీసుకున్నారు. ఏడాదిలోపు గైర్హాజరీలో ఉన్న మరో 33 మంది వైద్యులు ఇందులో ఇద్దరు అసోసియేట్ ప్రొఫెసర్లు, 31 అసిస్టెంట్ ప్రొఫెసర్లకు ఛార్జిమెమోలు జారీ చేశారు. నిర్ణీత గడువులోగా విధుల్లో చేరని పక్షంలో వీరిని కూడా విధుల నుంచి తొలగించనున్నట్లు హెచ్చరించారు. ప్రభుత్వ హెచ్చరికలతో ఇప్పటికే 11 మంది వైద్యులు తిరిగి విధుల్లో చేరారు.

# రైతుల్లో అయోమయం

### కలిగించేలా ప్రతిపక్షాల

## తప్పుడు ప్రచారం: మంత్రి ఉత్తమ్

మొదటిపేజీ తరువాయి

అసెంబ్లీ, లోక్‌సభ, పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పినప్పటికీ ఆ పార్టీ నేతలకు కనువిప్పు కలగడం లేదని ఉత్తమ్ విమర్శించారు. తెలంగాణలో దేశంలోనే రికార్డు స్థాయిలో ధాన్యం దిగుబడి, కొనుగోళ్లు జరిగాయని మంత్రి చెప్పారు. ఈ రబీ సీజన్‌లో 67 లక్షల ఎకరాల్లో... 141 లక్షల మెట్రిక్ టన్నుల వరి దిగుబడి వచ్చిందన్నారు. 90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించగా... 8,575 కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు 17.28 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రూ.2,310 కోట్లు చెల్లించినట్లు ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. రబీ సీజన్‌లో ధాన్యం కొనుగోలుకు రూ.21 వేల కోట్లు కేటాయించినట్లు చెప్పారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించేందుకు 6,200 వాహనాల ఏర్పాటు చేశామన్నారు.

# కేటీఆర్ బేషరతుగా క్షమాపణ చెప్పాలి

మొదటిపేజీ తరువాయి

'ఎన్నికల్లో ఓటమి నైరాశ్యం, కుటుంబ కలహాలతో భారాసను నడపలేక ఆ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ సతమతమవుతున్నారు. మా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డిని తిట్టడం వల్ల గొప్పనాయకుడిని అవుతానని అనుకుంటున్నారు. కేటీఆర్ తన వ్యాఖ్యలపై బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నా.' అని రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడారు. 'రైతుల ఆత్మహత్యలను నిర్లక్ష్యం చేసిన వారు, ప్రభుత్వానికి సూచనలు ఇవ్వలేని వారు చేసే విమర్శలను ఖండిస్తున్నాం. మల్లన్నసాగర్, గౌరవెల్లి ప్రాజెక్టుల్లో నిర్వాసితులైన కర్షకులకు నాడు బేడీలు వేయించి, దాడులు చేయించి.. నేడు మొసలి కన్నీరు కారుస్తున్నారు. ధాన్యం కొనుగోళ్లపై రోజూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మంత్రులు, జిల్లా అధికారులు సమీక్షిస్తున్నారు. అన్నదాతలకు ఇబ్బందులు కలుగకుండా చూస్తున్నారు. రాష్ట్రంలో పర్యటనకు వస్తున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఇన్‌ఛార్జి మంత్రిగా స్వాగతం పలుకుతా. కేంద్రం నుంచి రాష్ట్రానికి కావలసిన నిధుల గురించి కోరుతాం. కాళేశ్వరం ప్రాజెక్టులో భారాస నేతలు అవినీతికి పాల్పడ్డారని గతంలో కేంద్ర మంత్రులు అమిత్‌షా, కిషన్‌రెడ్డి, బండి సంజయ్ ఆరోపణ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆ విషయంపై సీబీఐతో విచారణ చేయించాలని శాసనసభ ద్వారా తీర్మానించింది. కేసీఆర్ కుటుంబాన్ని కాపాడేందుకే సీబీఐ విచారణకు కేంద్రం ఆదేశించడం లేదు. నిజం నిగ్గు తేల్చాలి. దోషి కేసీఆర్ అయితే శిక్షించాలి. ఎలాంటి చర్యలు తీసుకోకుండా భారాస, భాజపా కలసి మాపై ఎందుకు దాడికి దిగుతున్నారు?' అని మంత్రి అన్నారు. సమావేశంలో పురపాలిక, విపణి, సహకార సంఘాల ఛైర్మన్లు దండి లక్ష్మి, తిరుపతిరెడ్డి, బొలిశెట్టి శివయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కేడం లింగమూర్తి పాల్గొన్నారు.

## అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు.. రూ.1.26 కోట్లు, 3 కార్లు స్వాధీనం

మొదటిపేజీ తరువాయి

పుట్టపర్తి పట్టణం: జాతీయ రహదారులపై భారీ నగదుతో కార్లలో వెళ్తున్న వ్యాపారులను లక్ష్యంగా చేసుకొని కిడ్నాప్, దోపిడీలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠాను శ్రీసత్యసాయి జిల్లా పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రూ.1.26 కోట్ల నగదు, మూడు కార్లను స్వాధీనం చేసుకున్నారు. జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ బుధవారం విలేకరుల సమావేశంలో పూర్తి వివరాలు వెల్లడించారు. గతేడాది డిసెంబర్ 3న కియా పోలీస్‌స్టేషన్ పరిధిలో 44వ జాతీయ రహదారిపై వాహనాన్ని అడ్డగించి ఇద్దరిని కిడ్నాప్ చేసిన దొంగలు వారి నుంచి రూ.2.8 కోట్లు దోచుకున్నారు. తర్వాత వారిని వేర్వేరు ప్రాంతాల్లో వదిలి వెళ్లారు. ఫిబ్రవరి 21న మామిళ్లపల్లి వద్ద రూ.3 కోట్ల నగదుతో వెళుతున్న వాహనాన్ని అడ్డగించి ఇదే తరహాలో దోపిడీకి పాల్పడ్డారు. ఈ కేసులను ఎస్పీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని దర్యాప్తు కోసం 10 బృందాలను ఏర్పాటు చేసి ముఠా సభ్యులను పట్టుకున్నారు.

**అప్పులు తీర్చేందుకు దొంగలుగా..**
ముఠా సభ్యులు పోలీసులకు దొరక్కుండా నకిలీ రిజిస్ట్రేషన్ల కార్లను, సిమ్‌లను ఉపయోగించారు. టోల్‌గేట్ల వద్ద కూడా ఫాస్టాగ్ ట్రాకింగ్ ద్వారా కాకుండా నగదు రూపంలోనే చెల్లింపులు చేశారు. పోలీసులు కర్నూలు, మదనపల్లె, బెంగళూరు, సేలం మధ్య టోల్‌ప్లాజాల్లోని సీసీ ఫుటేజీలను పరిశీలించారు.

## మీ దగ్గర మ్యాజిక్ నంబర్ లేదుగా:

మొదటిపేజీ తరువాయి

**మద్దతిచ్చేది లేదన్న ఆ పార్టీలు..**
విజయ్ టీవీకే పార్టీకి తాము మద్దతివ్వబోమని ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ (ఐయూఎంఎల్), లెఫ్ట్ పార్టీలు తేల్చి చెప్పాయి. తాము డీఎంకే కూటమిలోనే ఉంటామని పేర్కొన్నాయి. మరోవైపు డీఎంకే మిత్రపక్షమైన వీసీకే.. టీవీకే పార్టీకి మద్దతిచ్చే విషయంలో ఇంకా నిర్ణయం తీసుకోలేదు. తమిళనాడులో సీపీఐకి 2, సీపీఎంకి 2, ఐయూఎంఎల్‌కు 2, వీసీకేకు 2 సీట్లు ఉన్నాయి.

# సంయమనం కాదు.. సమరమే:

మొదటిపేజీ తరువాయి

2025, మే 6-7 అర్ధరాత్రి.. శత్రుదేశానికి వెన్నులో వణుకు తెప్పించే తేదీ ఇది. యావత్ భారతావని సగర్వంతో ఉప్పొంగిన రోజు అది. ఈ రోజునే పాకిస్థాన్‌పై భారత్ 'ఆపరేషన్ సిందూర్'తో విరుచుకుపడింది. కశ్మీర్‌లోని పహల్గాంలో అమాయక టూరిస్టులను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదులు, వారి తండాలను క్షిపణులతో తుదముట్టించింది. ఈ దాడితో భారత సైనిక సామర్థ్యం ఏంటో ప్రపంచానికి చాటిచెప్పడం మాత్రమే కాదు.. దేశ భద్రత విషయంలో మన నియమాలను పునర్‌నిర్వచించుకున్నామని, పరిమితులు/హద్దులు మార్చుకున్నామనే శత్రువుకు గట్టి సందేశమిచ్చినట్లయ్యింది..!

**88 గంటలు భయపెట్టి..**
2025 ఏప్రిల్ 22న పహల్గాంలోని పర్యాటక ప్రాంతంపై విరుచుకుపడిన ముష్కరులు 26 మంది అమాయకులను పొట్టన పెట్టుకున్న సంగతి తెలిసిందే. ఈ ఘటనతో యావత్ దేశం దిగ్భ్రాంతికి గురైంది. ఈ దాడి వెనుక పాక్ కేంద్రంగా పనిచేస్తోన్న ఉగ్రమూకల హస్తం ఉందని నిర్ధారించుకున్న భారత సైన్యం.. సమయం చూసి దాయాదిపై నిప్పులు కురిపించింది. మే 6-7 తేదీ అర్ధరాత్రి పాకిస్థాన్ భూభాగంలోని ఉగ్ర స్థావరాలపై మెరుపు దాడులు జరిపింది. పాక్, పీఓకేలోని 9 కీలక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని బాంబులు ప్రయోగించింది. జైషే మహ్మద్, లష్కరే తయ్యిబాకు చెందిన కీలక స్థావరాలను మట్టికరిపించి భారీ విజయం సాధించింది.
ఈ ఘటనతో దాయాది ఉలిక్కిపడింది. ఆ తర్వాత ప్రతిదాడులకు పాల్పడింది. వాటిని మన సైన్యం సమర్థంగా తిప్పికొట్టడమే గాక.. పాక్‌కు చెందిన కీలక వైమానిక స్థావరాలపైనా కోలుకోలేని దెబ్బకొట్టింది. దాదాపు 88 గంటల భీకర ఆపరేషన్‌తో శత్రుదేశం కాళ్లబేరానికి రాకతప్పలేదు. దీంతో మే 10వ తేదీ సాయంత్రం ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందంతో 'ఆపరేషన్ సిందూర్' నిలిచింది.
సంయమనం కాదు.. సమరమే..
ఉగ్రవాదంపై పోరాటం విషయంలో భారత్ తమ హద్దులను పునర్‌నిర్వచించుకున్నట్లయ్యింది. వ్యూహాత్మక సంయమనం కాదు.. అవసరమైతే సమరమే అని మన దేశం చాటిచెప్పింది. ప్రత్యర్థి అణు బెదిరింపులను తిప్పికొట్టగలమని, భవిష్యత్తులో ఇలాంటి ముప్పులు ఎదురైతే అత్యంత వేగంగా స్పందించగలమని నిరూపించింది.

**పేరులోనే మెసేజ్..**
పహల్గాం ఉగ్రదాడిలో మరణించిన వారంతా మగవాళ్లే. ముఖ్యంగా జంటల్లో వారిని వేరు చేసి.. మతం అడిగి మరీ కాల్చి చంపారు. మృతులంతా హిందువులే. ఉగ్రమూకలపై ప్రతీకారం తీర్చుకునేలా ఈ ఆపరేషన్‌కు 'సిందూర్' అని పేరు పెట్టారు. ఈ పేరులోని ఆంగ్ల అక్షరాలు పూర్తిగా నలుపు రంగులో ఉన్నాయి. సిందూర్‌లోని 'ఓ' అనే ఆంగ్ల అక్షరం స్థానంలో కుంకుమ భరిణె ఉంచారు. ఉగ్రదాడిలో భర్తలను కోల్పోయిన మహిళల ప్రతీకారానికి చిహ్నంగా దీన్ని చూడొచ్చు.
నారీశక్తికి నిదర్శనం..
ఇక, ఈ ఆపరేషన్‌లో మహిళా అధికారులు కూడా కీలక పాత్ర పోషించారు. ఈ క్రమంలోనే మెరుపు దాడులకు సంబంధించిన వివరాలను కూడా భద్రతా బలగాలకు చెందిన ఇద్దరు మహిళా అధికారులు కర్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ వెల్లడించడం అప్పట్లో అందరి దృష్టిని ఆకర్షించింది. నారీ శక్తి, మహిళా నాయకత్వానికి ప్రతీకగా కేంద్రం మీడియా బ్రీఫింగ్ కోసం వీరిని ఎంచుకుంది.

**'సిందూర్' నేర్పిన పాఠాలు..**
మన సైనిక దళాల సంయుక్త కృషితో 'ఆపరేషన్ సిందూర్'లో భారత్ అద్భుతమైన విజయం సాధించిన సంగతి తెలిసిందే. అయితే, భవిష్యత్తులో యుద్ధాలు కేవలం గగనతలానికి మాత్రమే పరిమితం కావని ఈ మిలిటరీ ఆపరేషన్‌తో స్పష్టమైందని రక్షణ రంగ నిపుణులు చెబుతున్నారు. సైబర్ వార్‌ఫేర్‌తో పాటు విభిన్న వ్యూహాలపై మనం దృష్టిపెట్టాల్సిన అవసరం ఉందని చెబుతున్నారు. 'సిందూర్' సమయంలో శత్రుదేశం నుంచి ముంచుకొచ్చిన డ్రోన్లను మనం సమర్థంగా ఎదుర్కొన్నాం. అదే సమయంలో సామాజిక మాధ్యమాల్లో విపరీతమైన అసత్య ప్రచారాన్ని కూడా ఎదుర్కోవాల్సి వచ్చింది. ఇలాంటి తప్పుడు సమాచారాల వ్యాప్తితో బలగాలతో పాటు దేశ పౌరుల ఆత్మస్థైర్యం దెబ్బతినే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరించారు.

**శత్రువు స్మార్ట్ అయితే..**
"సిందూర్ వేళ పాకిస్థాన్ కుప్పలుతెప్పలుగా డ్రోన్లను ప్రయోగించింది. వాటన్నింటిని మనం నేలకూల్చాం. కానీ, ప్రతిసారీ ఇలాగే జరగకపోవచ్చు. శత్రువు స్మార్ట్ అయితే.. మరోసారి ప్రమాదకర డ్రోన్లను ప్రయోగించే ప్రమాదం ఉంది. అలాంటి వాటిని గుర్తించి అడ్డుకోవడం కష్టతరం కావొచ్చు. అందుకే యాంటీ డ్రోన్ సామర్థ్యాలను మరింత పెంచుకోవాల్సిన అవసరం ఉంది" అని ఎయిర్ కమాండర్ గౌరవ్ ఎం. త్రిపాఠి (రిటైర్డ్) పేర్కొన్నారు. ఈ ఆపరేషన్‌లో కమాండర్ త్రిపాఠి కీలక పాత్ర పోషించారు. 'సిందూర్' సమయంలో ఎస్-400, ఆకాశ్ వంటి ఆయుధ వ్యవస్థలు శత్రు క్షిపణులు, డ్రోన్లను అడ్డుకున్నాయి, బ్రహ్మోస్ తదితర క్షిపణులు శత్రువుకు వణుకు పుట్టించాయని ఆయన తెలిపారు.

# శ్రీసిటీలో క్యారియర్ ఏసీ పరిశ్రమ

మొదటిపేజీ తరువాయి



శ్రీసిటీలో 70 వేల మంది ఉద్యోగుల్లో 35 వేల మంది మహిళలు ఉన్నారని.. శ్రీశక్తికి ఇది నిదర్శనమన్నారు. శ్రీసిటీలోని పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. ఈ నెలాఖరులోపు ఏఐ ద్వారా నైపుణ్యం ఉన్న వారికి ఉద్యోగాల కల్పనకు శ్రీకారం చుట్టబోతున్నామని లోకేశ్ వెల్లడించారు. శ్రీసిటీలో క్యారియర్ గ్లోబల్ సంస్థ వెయ్యి కోట్లు పెట్టుబడి పెట్టనుంది. తద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 3 వేల మందికి ఉపాధి లభించనుంది. శ్రీసిటీ పరిధిలోని ఆరూరు వద్ద ఈ పరిశ్రమకు 40 ఎకరాల స్థలం కేటాయించారు. ఒకటి, రెండు టన్నుల సామర్థ్యం కలిగిన ఏసీలే కాకుండా భారీ పారిశ్రామిక సముదాయాలకు వినియోగించే 1000 టన్నుల నుంచి 5000 టన్నుల సామర్థ్యం కలిగిన కూలింగ్ సిస్టమ్స్‌ను క్యారియర్ సంస్థ తయారుచేయనుంది. ఉదయం సత్యవేడు నియోజకవర్గం శ్రీసిటీ పారిశ్రామికవాడకు చేరుకున్న మంత్రి లోకేశ్‌కు టీడీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ప్రతిఒక్కరినీ మంత్రి ఆత్మీయంగా పలకరించి ఫొటోలు దిగారు. శ్రీసిటీలో శంకుస్థాపన అనంతరం మంత్రి లోకేశ్ తిరిగి ఉండవల్లికి వెళ్లనున్నారు.

# రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలను మాత్రమే సరఫరా చేయాలి -- జిల్లా కలెక్టర్ అంకిత్.

●వానాకాలం ఎరువులు, విత్తనాలు సన్నద్ధతపై జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ సమావేశం.

జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:



ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల రైతుల వారోత్సవంలో భాగంగా విత్తనాలు, ఎరువుల డీలర్లకు అవగాహన, వానాకాలం సీజన్‌కు సంబంధించిన ఎరువుల సన్నద్ధతపై జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ సమావేశం బుధవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అంకిత్ అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, సంబంధిత శాఖల అధికారులు, విత్తనాలు మరియు ఎరువుల డీలర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 6,59,743 ఎకరాల్లో సాగు కొనసాగుతుందని తెలిపారు. ఇందులో సుమారు 2.25 లక్షల ఎకరాల్లో పత్తి, 1 లక్ష ఎకరాల్లో మొక్కజొన్న, 1.75 లక్షల ఎకరాల్లో వరి పంటలు సాగు అవుతున్నాయని వివరించారు. గత సంవత్సరం జిల్లాలో అధిక దిగుబడులు సాధించామని, ఈ వానాకాలంలో కూడా అదే స్థాయిలో ఉత్పత్తి లక్ష్యంగా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు.రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించడం అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని కలెక్టర్ అంకిత్ స్పష్టం చేశారు. రైతుల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా ప్రతి డీలర్ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, గుర్తింపు పొందిన సంస్థల నుంచే విత్తనాలు, ఎరువులను సేకరించి ప్రభుత్వ నిర్దేశించిన ధరలకు పారదర్శకంగా విక్రయాలు జరపాలని ఆదేశించారు. ఎరువుల కృత్రిమ కొరత సృష్టించడం, అధిక ధరలకు విక్రయించడం వంటి అక్రమాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ తావు ఉండకూడదన్నారు.ఎరువుల నిల్వలు, సరఫరాపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలని పేర్కొంటూ జిల్లా మరియు మండల స్థాయి అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి యూరియా సహా ఇతర ఎరువుల నిల్వలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నకిలీ విత్తనాలు, నాణ్యత లేని ఎరువులు సరఫరా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రైతుల ప్రయోజనాల దృష్ట్యా ఎరువుల సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ విత్తనాలు, ఎరువుల సరఫరా ఎంతో సున్నితమైన అంశమని, డీలర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించి కొరత రాకుండా చూడాలని సూచించారు. జిల్లా అంతర్రాష్ట్ర సరిహద్దులో ఉండటంతో పక్క రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ నుండి రైతులు ఇక్కడికి వచ్చి ఎరువులు కొనుగోలు చేసే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. తక్కువ ధరకు లభిస్తాయని భావించి నాణ్యత లేని విత్తనాలు కొనుగోలు చేసే పరిస్థితులు ఉండవచ్చని, అలాంటి ఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ఎక్కడైనా అనుమానాస్పదంగా విత్తనాలు లేదా ఎరువుల విక్రయాలు జరుగుతున్నట్లయితే వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు లేదా పోలీసులకు సమాచారం అందించాలని ఎస్పీ కోరారు. గత సంవత్సరంలో జిల్లాలో ఐదు నకిలీ విత్తనాల కేసులు నమోదయ్యాయని, ఈసారి అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు ఎరువుల వినియోగం, నిల్వ, నాణ్యత ప్రమాణాలు, స్టాక్ నిర్వహణ, ఆన్‌లైన్ నమోదు విధానాలపై డీలర్లకు సమగ్ర అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు విత్తనాలు ఎరువుల డీలర్లు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ శ్రేణుల సందడి మధ్య పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలు.



అశ్వాపురం మండలంలో మండల పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బర్త్డే వేడుకలు



కరకగూడెం మండల పార్టీ ఆధ్వర్యంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలు

●నియోజకవర్గం వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కటింగ్, సేవా కార్యక్రమాలు

జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్ల జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. కరకగూడెంలో మండల పార్టీ అధ్యక్షుడు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ స్వయంగా ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేయించడం జరిగింది .అశ్వాపురం, బూర్గంపాడు సహా అన్ని మండలాల్లో పార్టీ కార్యాలయాలలో కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచి, గిఫ్టులు అందజేసి జన్మదిన వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు. అశ్వాపురం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఓరుగంటి భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు స్వయంగా పాల్గొని కార్యకర్తలతో కలిసి వేడుకలను జరుపుకున్నారు. బూర్గంపాడు మండలంలోని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు, యువజన నాయకులు, మాజీ జెడ్పిటిసి బట్ట విజయ్ గాంధీ సహా అనేక మంది ప్రముఖులు ఎమ్మెల్యేకు అభినందనలు తెలిపారు. నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో కూడా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమాలు నిర్వహించడం విశేషం.జన్మదిన వేడుకల సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటాను. ప్రజలు తమ సమస్యలు తెలియజేస్తే, నా శక్తికి మించి పరిష్కరించేందుకు కృషి చేస్తాను" అని తెలిపారు.

ఈ కార్యక్రమాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వివిధ విభాగాల అధికారులు పెద్ద ఎత్తున పాల్గొని ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు.

# రైతులకు అండగా ఉంటాం

●కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతుల మేలు కోరే పార్టీ

●కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్ చార్జి

●వొడితల ప్రణవ్

జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 06 మే





రైతులను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు ముందు ఉంటుందని,మంగళవారం నాడు వావిలాల నుండి వంతడుపుల వెళ్ళే రహదారిలో జరిగిన ప్రమాదం తెలిసిన వెంటనే అధికారులను రైతులను ఆదుకోవాలని ఆదేశించామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడతల ప్రణవ్ అన్నారు.బుధవారం నాడు ప్రమాదం జరిగిన ప్రదేశానికి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వెళ్లి రైతులతో మాట్లాడారు.ప్రమాదానికి గల కారణాలను,పంట నష్ట పోయిన తీరును రైతుల నుండి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ప్రణవ్ ను చూడగానే రైతులు కంటతడి పెట్టగా వారిని ఓదార్చారు.ఇది పూర్తిగా రైతు ప్రభుత్వమని రైతులు అధైర్యపడవద్దని అండగా ఉంటామని హామీ ఇచ్చారు.అధికారులకు ఫోన్ చేసి త్వరితగతిన నష్ట పరిహారం అందేలాగా చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వావిలాల గ్రామ సర్పంచ్ అర్జున్,తనుగుల గ్రామ సర్పంచ్ కిరణ్,వార్డ్ సభ్యులు,మార్కెట్ వైస్ చైర్మన్ సతీష్ రెడ్డి,డిసిసి ఉపాధ్యక్షులు మొలుగూరి సదయ్య,డైరెక్టర్లు, మండల, పట్టణ అధ్యక్షులు పరశురామ్, రమేష్,యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి సజ్జు,సీనియర్ నాయకులు దేశిని కోటి,రాకేష్ రెడ్డి,సాయిని రవి,పూరేళ్ళ రాకేష్,పొనగంటి మధు,నాగేంద్ర,తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా వరిధాన్యం కొనుగోలు,





●జైపూర్ మండలంలోని వరి కొనుగోలు కేంద్రాల పరిశీలన,

●మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 6, 2026:

రైతు సంక్షేమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని జైపూర్ మండలం టేకుమట్ల, ఇందారం, షెట్ పల్లి, నర్సింగాపూర్ గ్రామాలలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి వరి ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు. అకాల వర్షాల నేపథ్యంలో తడిసిన ధాన్యాన్ని త్వరగా ఆరబెట్టి రైస్ మిల్లులకు తరలించాలని, రైతులు ధాన్యాన్ని నిబంధనల ప్రకారం కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, రైతుల సౌకర్యార్థం కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, నీడ సౌకర్యాలు కల్పించడంతో పాటు తూకం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు ఇతర సదుపాయాలు కల్పించాలని తెలిపారు. రైతు వివరాలను సిస్టం లో నమోదు చేసి ఆధార్ కార్డు ద్వారా వారి గుర్తింపును దృవీకరించాలని, రైతు భూమి విస్తీర్ణం, పండించిన ధాన్యం వివరాలను సరి చూడాలని, ధాన్యం నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండే విధంగా పరిశీలించాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి రైతుల బ్యాంకు ఖాతాలలో నగదు జమ చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# టీబీ ముక్త భారత్ అభియాన్ ఆరోగ్య శిబిరం ప్రారంభం

●హెల్త్ క్యాంపులను గ్రామ ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాలి

●సర్పంచ్ కొమిరె శ్రీకాంత్,మండల వైద్యాధికారి డా.మౌనిక రెడ్డి

జనసముద్రం న్యూస్/ యాదాద్రి భువనగిరి ప్రతినిధి:



బీబీనగర్ మండల పరిధిలోని చిన్నరావులపల్లి గ్రామంలో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికల్లో భాగంగా టీబీ ముక్త భారత్ అభియాన్ ఆరోగ్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరాన్ని గ్రామ సర్పంచ్ కొమిరె శ్రీకాంత్,మండల వైద్యాధికారి డా.మౌనిక రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెల్త్ క్యాంపులను అందరూ సద్వినియోగం చేసుకోవాలని గ్రామ ప్రజలను కోరారు.ఇలాంటి కార్యక్రమాల వల్ల అందరికీ ఆరోగ్య సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్యంగా 150 మందికి టీబీ స్క్రీనింగ్ నిర్వహించారు.అందులో 110 మందికి ఛెస్ట్ ఎక్స్-రే తీశారు.అలాగే 20 స్పుటమ్ శాంపిల్స్ సేకరించారు.బీపీ, షుగర్,క్యాన్సర్,టీబీ పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొమిరె శ్రీకాంత్,మండల వైద్యాధికారి డా.మౌనిక రెడ్డి,ఎం ఎల్ హెచ్ పి జోష్నా,హెల్త్ అసిస్టెంట్స్ (ఎం)(ఎఫ్) విజయ,సరస్వతి,భాస్కర్,హెల్త్ సూపర్వైజర్ ప్రభాకర్,శాంతకుమారి,పద్మజ,టీబీ డిస్ట్రిక్ట్ సూపర్వైజర్స్,ఎక్స్-రే టెక్నీషియన్,ఆశా వర్కర్లు ఉప్పలమ్మ,అనిత,భాగ్యలక్ష్మి, అరుణ,పద్మ,భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మోడీ సభ విజయమే లక్ష్యం -- మల్కాజిగిరిలో బీజేపీ కార్యాచరణ వేగం

మల్కాజిగిరి, మే 6 -- జనసముద్రం న్యూస్



భారత ప్రధాని నరేంద్ర మోడీ ఈ నెల 10న నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని లక్ష్యంగా మల్కాజిగిరి నియోజకవర్గంలో ప్రచార కార్యక్రమాలు ఊపందుకున్నాయి.మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్కే నగర్ సహా పలు ప్రాంతాల్లో గోడరాతల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ ఎమ్మెల్సీ మల్కా కుమారయ్య ముఖ్య అతిథిగా హాజరై, స్వయంగా గోడరాతలు రాస్తూ ప్రచారాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మల్కా కుమారయ్య మాట్లాడుతూ, గత 12 ఏళ్లుగా ప్రధాని నరేంద్ర మోడీ అందిస్తున్న సుపరిపాలన దేశ దిశను మార్చివేసిందని పేర్కొన్నారు. తెలంగాణ గడ్డపై మోడీ నిర్వహించనున్న ఈ మహాసభ రాష్ట్ర రాజకీయాల్లో మార్పుకు నాంది పలుకుతుందని, కాషాయ జెండా రెపరెపలాడే రోజులు సమీపంలోనే ఉన్నాయని తెలిపారు.కార్పొరేటర్ శ్రవణ్ మాట్లాడుతూ, ఈ సభను విజయవంతం చేయడానికి పార్టీ శ్రేణులు సమష్టిగా కృషి చేస్తున్నాయని, వాల్ రైటింగ్ ద్వారా సభ వివరాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తున్నామని తెలిపారు. క్షేత్రస్థాయిలో ప్రతి కార్యకర్తను సమాయత్తం చేస్తూ భారీ స్థాయిలో జన సమీకరణకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సునీల్, మురళి, వినోద్, ప్రభు గుప్తా, సాయిపటేల్, సంజీవ, నందు, మాధవ్, మహేష్, లక్ష్మణ్ తదితర ముఖ్య నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తిలో బాధిత కుటుంబానికి రూ.40 లక్షల ఎస్బిఐ భీమా చెక్కు అందజేత

●బీమా చేసుకో ధీమాగా ఉండు: ఎల్కతుర్తి ఎస్బిఐ మేనేజర్ భుక్యా దేవ్ సింగ్

ఎల్కతుర్తి మే 06 (జనసముద్రం)



హనుమకొండ జిల్లాఎల్కతుర్తి మండలంలోని చింతలపల్లి గ్రామానికి చెందిన చందుపట్ల విద్యాసాగర్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, ఆయన తీసుకున్న బీమా పాలసీ ఆధారంగా కుటుంబ సభ్యులకు రూ. 40 లక్షల భీమా చెక్కును ఎస్బిఐ అధికారులు అందజేశారు. ఈ చెక్కును ఎస్బిఐ రీజినల్ మేనేజర్ అబ్దుల్ రహీం షేక్ కుటుంబ సభ్యులకు అందించి సంతాపం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా అబ్దుల్ రహీం షేక్ మాట్లాడుతూ ప్రతి కుటుంబం భవిష్యత్ భద్రత కోసం తప్పనిసరిగా బీమా పాలసీ తీసుకోవాలని సూచించారు. సంవత్సరానికి కేవలం రూ. 3,000 చెల్లించడం ద్వారా రూ. 60 లక్షల వరకు ప్రమాద బీమా కవరేజ్ పొందవచ్చని వివరించారు.రోడ్డు ప్రమాదాలు మాత్రమే కాకుండా విద్యుత్ షాక్, వరదలు, పాముకాటు వంటి అనుకోని ప్రమాదాలకు కూడా ఈ బీమా వర్తిస్తుందని తెలిపారు. ప్రమాదవశాత్తు మరణం మాత్రమే కాకుండా పూర్తి లేదా పాక్షిక వైకల్యం, అవయవ నష్టం, అంబులెన్స్ ఖర్చులు, పిల్లల విద్యకు సహాయం వంటి అనేక ప్రయోజనాలు ఈ పథకంలో ఉన్నాయని పేర్కొన్నారు.వైకల్య తీవ్రతను బట్టి 25 శాతం నుంచి 100 శాతం వరకు పరిహారం అందిస్తారని ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు అధికారులు సౌమ్య, రవికుమార్, అంబాల సుమన్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# బడుగు వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న యర్రగొల్ల రెడ్డెయ్య యాదవ్, పోలిరెడ్డి సుబ్బారెడ్డి

లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ మే 6

అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డి పల్లె మండలం కస్తూరి రాజుగారి పల్లె కు చెందిన బడుగు నారద నరసింహులు కుమార్తె భవ్య శ్రీ వెడ్స్ అశోక్ ల వివాహానికి గుర్రం కొండ ప్యారం పల్లి వరుని స్వగృహం నందు వివాహానికి హాజరై నూతన వదువరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేసిన అటవీ శాఖ కార్పొరేషన్ డైరెక్టర్ యర్రగొల్ల రెడ్డెయ్య యాదవ్, మాజీ డీసీసీబీ డైరెక్టర్ పోలిరెడ్డి సుబ్బారెడ్డిఈ కార్యక్రమం లో బడుగు వాసు, గురుమూర్తి, మాజీ డీలర్లు వెంకటేష్, విజయ్ కుమార్ రామయ్య,బడుగు రవి, బడుగు లోకేష్,బడుగు విజయ్, నారాయణ, సుబ్బయ్య, జగన్ తదితరులు పాల్గొన్నారు



# ఎక్కడ సమస్య ఉంటే అక్కడ మాజీ కార్పొరేటర్ జగదీశ్ గౌడ్

మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ మే 06



శాసన సభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశానుసారం, సర్దార్ పటేల్ నగర్‌లో ఏర్పాటు చేయాలని భావించిన ఎయిర్‌టెల్ టవర్ విషయంలో స్థానిక బస్తీ వాసులు వ్యక్తం చేసిన ఆందోళనకు వెంటనే స్పందించిన మాజీ కార్పొరేటర్ జగదీశ్ గౌడ్ సమస్య పరిష్కారానికి ముందడుగు వేశారు.ఈ సందర్భంగా ఈరోజు ఉదయం కాలనీవాసులు ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరైన జగదీశ్ గౌడ్, ప్రజల అభిప్రాయాలను తెలుసుకుని, టవర్ ఏర్పాటు చేస్తున్న ఇంటి యజమానితో ఫోన్ ద్వారా మాట్లాడారు. ప్రజల ఆందోళనను గౌరవిస్తూ టవర్ నిర్మాణాన్ని తక్షణమే విరమించుకోవాలని, భవిష్యత్తులో కూడా ఇలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని సూచించారు.దీనికి స్పందించిన ఇంటి యజమాని టవర్ ఏర్పాటు నిర్ణయాన్ని విరమించుకుంటానని హామీ ఇచ్చారు. దీంతో కాలనీవాసుల్లో ఉపశమనం నెలకొంది.తక్షణమే స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేసిన మాజీ కార్పొరేటర్ జగదీశ్ గౌడ్‌కు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు రాములు, కార్యదర్శి శ్రీకాంత్, మైసయ్య, యాదగిరి, సతీష్, కృష్ణ, ఇస్మాయిల్, నర్సింగ్, ఉపేందర్, బాబు, పవన్, శ్రీకాంత్, సురేష్, శివ, సాయి, శేఖర్, చిన్న, సురేష్ గౌడ్, రామూర్తి, శ్రీను, కవిత, నయోమి, నాగమణి, సావిత్రి, లక్ష్మీ, స్వర్ణ, ప్రశాంతి, మౌనిక తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బదిలీపై వెళుతున్న మహబూబాబాద్ జిల్లా కోర్టు ముఖ్య పరిపాలన అధికారి మంత్రి ప్రగడ క్రాంతి కుమార్ కు న్యాయశాఖ ఉద్యోఘన సన్మానం

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 6**

మహబూబాబాద్ జిల్లా ఖమ్మం నుండి పదోన్నతి పై చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గా జిల్లా కోర్టు నందు మూడున్నర సంవత్సరాల పాటు విధి నిర్వహణలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులతో మరియు ఉద్యోగులతో న్యాయవాదులతో పోలీసు అధికారులతో మరియు ఇతర అధికార వర్గాలతో తమ విధి నిర్వహణలో ఎవరికి ఎటువంటి ఆటంకాలు ఇబ్బందులు లేకుండా చిన్న చిన్న విషయాలలో ఏదైనా వచ్చిన దానికి వారు సమర్థిస్తూ అందరితో మమేకమై తన విధులు నిర్వహిస్తూ బదిలీపై సూర్యాపేట జిల్లా కోర్టుకు వెళ్ళినారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తిమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ, సీనియర్ సివిల్ జడ్జి ఎస్. శాలిని, జూనియర్ సివిల్ జడ్జి స్వాతి మురారి, అదనపు జూనియర్ జడ్జి కృష్ణ తేజ్ న్యాయశాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పోలేపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి అనిత, ఉపాధ్యక్షులు స్వరూప రాణి, అసోసియేట్ ప్రెసిడెంట్ అహ్మద్ ఖాన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పూస శ్రీనివాస్, కోశాధికారి వీరు నాయక్ డిస్టిక్ లీగల్ సర్వీస్ సూపర్డెంట్ శ్రీధర్ సీనియర్ సూపర్ తదితరులు పాల్గొన్నారు



కార్యక్రమంలో జిల్లా జడ్జి మాట్లాడుతూ వారి సేవల గురించి అభినందించారు వారి విధి నిర్వహణలో నేను జిల్లా జడ్జిగా రావడం అదృష్టకరమని ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని పనులు సక్రమంగా జరగడానికి కారణం అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అని కొనియాడారు సీనియర్ సివిల్ జడ్జి శాలిని ఒక మంచి పరిపాలన అధికారి ఆ శాఖను నిర్వహించినప్పుడు అధికారులకు గాని ఉద్యోగులకు గాని ఎటువంటి ఆటంకాలు రాకుండా వారు సేవలందించినందుకు వారు అభినందించారు స్వాతి మురారి వారి సేవలు మరువలేనివని వ్యవస్థను గాడిలో పెట్టి నడపడం సాధ్యమైన విషయం కాదు ప్రతి విషయంలోనూ పరిపాలన అధికారి పాత్ర ఎంతో ముఖ్యమని కొనియాడారు అదనపు జూనియర్ జడ్జి కృష్ణ తేజ్ మాట్లాడుతూ వారి సేవలో వారి పదవి విరమణ వరకు మా న్యాయమూర్తులు అందరికీ అందాలని వారి సేవలను అభినందించినారు లీగల్ సర్వీస్ సూపర్డెంట్ అదాలత్ శ్రీధర్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా నుండి వారి యొక్క అనుభవనాల్ని క్రాంతి కుమార్ స్టెనోగ్రాఫర్ నుండి పరిపాలన అధికారిగా ఖమ్మం జిల్లాలో వారితో కలిసి పనిచేసిన చేసిన అనుభవం జ్ఞాపకాలు వారి ఉద్యోగరీత్యా పనిని దైవంగా భావించి పనిచేస్తారని చెప్పినారు కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ముబీన్ అహ్మద్, మాట్లాడుతూ సమన్యాయానికి మరో రూపం ఎవరి పట్ల వివక్ష లేకుండా పనిచేసినటువంటి ఘనత విధి నిర్వహణను దైవాధారంతో సమానమని పనిచేసే వ్యక్తి ఎవరు ఆపదలో ఉన్న ఆదుకునే మంచి అధికారి బదిలీపై వెళుతున్న పరిపాలన అధికారికి శాలువాతో సన్మానించడం జరిగినది చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పదోన్నతి పై మహబూబాబాద్ జిల్లాకు రావడం నా అదృష్టమని ఉద్యోగస్తులందరూ సహకరించి పనిచేసినందుకు ధన్యవాదాలు తెలిపినారు సక్రమంగా పని చేసినప్పుడే వ్యవస్థలు సవ్యంగా నడుస్తాయని ఆటంకాలు లేకుండా ప్రతి ఒక్క ఉద్యోగి తన పనిని దైవారాధనగా భావించి పనిని భారం అనుకోకుండా పనిచేయడమే ఉత్తమ లక్షణము అని సూచించారు అధికారులతో ఉద్యోగులతో కలిసి పనిచేసిన ఉద్యోగులను అభినందించారు

# ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో ఉండాలి.

## -- ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్.

**మహబూబాబాద్ జిల్లా. ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 6**





మహబూబాబాద్ జిల్లా. నర్సింహులపేట పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్. నర్సింహులపేట పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించి, స్టేషన్ పరిసరాలు, రికార్డులు మరియు విధి నిర్వహణను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లో పని చేస్తున్న సిబ్బంది వివరాలు తెలుసుకొని, ప్రతి పోలీస్ సిబ్బంది విధి సమయాల్లో తప్పనిసరిగా స్టేషన్‌లో అందుబాటులో ఉండాలని, ప్రజలకు ఎప్పుడూ సులభంగా చేరుకునే విధంగా సేవలు అందించాలని సూచించారు.

అదేవిధంగా పెండింగ్ కేసులపై వేగవంతమైన చర్యలు తీసుకుని విచారణను నాణ్యతతో పూర్తి చేయాలని, ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి తక్షణ స్పందన ఇవ్వాలని ఆదేశించారు. బీట్ వ్యవస్థను కచ్చితంగా అమలు చేస్తూ గ్రామాల్లో నేర నివారణ చర్యలను బలోపేతం చేయాలని, సీసీటీవీ కెమెరాల పనితీరును నిరంతరం పరిరక్షణ సాంకేతిక వనరులను సమర్థంగా వినియోగించాలని సూచించారు. స్టేషన్ పరిసరాలను శుభ్రంగా, క్రమబద్ధంగా ఉంచడంతో పాటు మహిళలు, వృద్ధులు, పిల్లల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు.

ఈ సందర్శన సమయంలో ఎస్సై బి. వెంకన్న, మరియు స్టేషన్ సిబ్బంది హాజరయ్యారు.

# ప్లాస్టిక్ వాడకం నిషేధంపై ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలి,

- మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 6, 2026:**

ప్లాస్టిక్ వాడకం నిషేధంపై ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. బుధవారం జిల్లాలోని కాసిపేట మండలం తాటిగూడ గ్రామపంచాయతీని జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు తో కలిసి సందర్శించి గ్రామ పంచాయతీ పరిధిలోని రహదారులు, మురుగు కాలువలు, ఓపెన్ వెల్స్, సామాజిక ఇంకుడు గుంతలు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగంపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్లాస్టిక్ నిషేధంపై ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని తెలిపారు. గ్రామంలో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ పథకంలో కూలీల



సంఖ్య పెంచాలని, పూర్తి పని దినాలు కల్పించాలని తెలిపారు. ప్లాస్టిక్ వాడక నిషేధం గురించి అవగాహన కల్పిస్తూ గ్రామపంచాయతీలో జరిగే గ్రామ ప్రజల శుభ కార్యక్రమాలకు, ఇతర చిన్న చిన్న కార్యక్రమాలకు కేవలం స్టీల్, అల్యూమినియం, ఇత్తడి వస్తువులను మాత్రమే వినియోగిస్తున్న విషయం తెలుసుకుని గ్రామపంచాయతిని ఆకస్మికంగా సందర్శించి వినియోగిస్తున్న వస్తువులను పరిశీలించి వివరాలు ప్రజలను అడిగి తెల్సుకొని గ్రామ పంచాయతీ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శిని అభినందించారు. అనంతరం మండలంలోని గట్రావుపల్లి గ్రామ పంచాయతీ సాలేగూడ గొండ్వానా



పంచాయతీ రాయి సెంటర్ కేంద్రాన్ని సందర్శించి అమరవీరుడు కొమురంభీమ్ కు నివాళులు అర్పించి రాయి సెంటర్ కమిటీ సభ్యులు, గ్రామస్థులతో ముఖాముఖి కార్యక్రమానికి హాజరయ్యారు. రాయి సెంటర్ విధి విధానాలు, ఉపాధి హామీ పథకం పనులపై అధికారులు సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సునీల్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ సింగ్, మండల పంచాయతీ అధికారి సప్దర్ అలీ, పంచాయతీ కార్యదర్శి మౌనిక, తాటిగూడ సర్పంచ్ మడావి వెంకటేష్, ఉపసర్పంచ్ తమ్మినేడి విజయలక్ష్మి, శ్యామ్ శేఖర్, రాయి సెంటర్ కమిటీ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు

# దళిత బంధు పథకం పై కాంగ్రెస్ ప్రభుత్వం నోరు విప్పాలి






- దళితులకు సంక్షేమ పథకాలను పూర్తి స్థాయిలో అందజేయాలి

**జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 06 మే**

తెలంగాణ రాష్ట్రంలోని కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గ ప్రాంతంలోని జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక మండలాల గ్రామంలో దళితులకు వారి సంక్షేమం నిమిత్తం గత బి.ఆర్.ఎస్. ప్రభుత్వం దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టిన విషయం విధితమే. గత బి.ఆర్.ఎస్.ప్రభుత్వానికి ఓటర్లు తమ ఓటు హక్కుతో బుద్ధి చెప్పడంతో కాంగ్రెస్ పార్టీ అధినేత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం నెలకొనడంతో ప్రజలలో ఆనందోత్సవాలు మిన్నంటాయి.

మధ్యలో ఆగిన దళిత బంధు పథకం పూర్తిస్థాయిలో, క్షేత్రస్థాయిలో దళిత కుటుంబాలకు అందజేయాలని గ్రామాలలోని దళిత కుటుంబంలో ఆవేదనలు, రోదనలు మిన్నంటాయి.

ఈటెల రాజేందర్ రాజీనామా తో హుజురాబాద్ బై ఎన్నికలలో గెలుపొందేందుకు దళిత బంధు పథకం ప్రవేశ పెట్టన విషయములో సగం వరకే సంక్షేమ పథకం అందించారు.

మిగతా దళిత కుటుంబాలు వారి ఆశలు అడియాసలు అయ్యాయి.

తదనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికీ దళిత బంధు పథకం, సంక్షేమ పథకాలు కొనసాగుతాయని ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే హామీ ఇచ్చారు.

దళిత కుటుంబాల ఆవేదనను అర్థం చేసుకోవడానికి ప్రయత్నించి వారి ఆశలను అడియాసలు చేయకుండా దళిత బంధు పథకాన్ని పూర్తిస్థాయిలో అందించాలని హుజూరాబాద్ నియోజకవర్గం ప్రజలు, దళిత కుటుంబాలు, సామాజిక కార్యకర్తలు, దళిత మహిళా సంఘాలు, యువజన సంఘం నాయకులు కోరుతున్నారు.

# వైద్యులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలి,

- ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచి రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి,
- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరిష్.

**మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 6**

మహబూబాబాద్ జిల్లా,లో వైద్యులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని,ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచి రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలనిజిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరిష్ అన్నారు,బుధవారం జిల్లా కలెక్టర్ గంగారం , మహబూబాబాద్ మండలాలలో విస్తృతంగా పర్యటించారు,గంగారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి, ఇన్ పేషెంట్, ఔట్ పేషంట్, మందుల స్టాక్, సిబ్బంది హాజరు,రిజిస్టర్లను పరిసరాలను పరిశీలించి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారితో స్వయంగా మాట్లాడి అందిస్తున్న వైద్య వివరాలు అడిగి తెలుసుకున్నారు,

ప్రస్తుత వేసవికాలం నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్, వారిగా వైద్యులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు





అందించాలని, వేసవి తీవ్రత లో తీసుకోవలసిన జాగ్రత్తలను ప్రజలకు తెలియపరచాలని, ఓ ఆర్ ఎస్, మందులు సిద్ధంగా ఉంచుకోవాలని, అవసరం ఉన్నచోట మెడికల్ క్యాంపులు నిర్వహించాలని, జిల్లాలో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించి, మాత, శిశు మరణాలను తగ్గించాలన్నారు, లింగ నిర్ధారణ పరీక్షలపై ప్రత్యేక నిఘ పెట్టి గమనిస్తూ ఉండాలని, హిట్ వే ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి అవసరమైతే తప్ప బయటికి వెళ్లకుండా చూడాలని, షెడ్యూలు ప్రకారం వైద్య సేవలను కొనసాగించాలని అన్నారు,

మహబూబాబాద్ మండలం అమనగల్, పర్వతగిరి గ్రామాలలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలను సందర్శించారు, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యాన్ని ప్రభుత్వం సూచించిన ప్రకారం కొనుగోలు చేసి వెంటవెంటనే మిల్లులకు తరలించాలని, ప్రస్తుతం అకాల వర్షాలు పడే సూచన ఉన్నందున వ్యవసాయ శాఖ అధికారులు రైతులను అప్రమత్తం చేయాలని, కేంద్రాలలో గన్ని సంచులు, టార్పాలిన్లు, ప్యాడి క్లీనర్స్, సిద్ధంగా ఉంచుకోవాలని, త్రాగునీరు, టెంట్, చైర్స్ వైద్య సేవలు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు, సహకార 151, ఐకెపి 53, మెప్మా1, గిరిజన కార్పొరేషన్ 8, శాఖల ఆధ్వర్యంలో మొత్తం (213) కేంద్రాలు నిర్వహించడం జరుగుతుందని అట్టి కేంద్రాల ద్వారా జిల్లాలో ఇప్పటివరకు 22 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించడం జరిగిందన్నారు, జిల్లా లక్ష్యం పూర్తి చేయుటకు అధికారులందరూ సమన్వయంతో పనిచేసి రైతులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చర్యలు తీసుకోవాలని, కేంద్రాల నిర్వహణ, ధాన్యం కొనుగోళ్ల లో రైతులను ఇబ్బంది పెట్టితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు,

కలెక్టరేట్లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి తద్వారా వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించడం జరుగుతుందని అన్నారు,

ఏదైనా అత్యవసర పరిస్థితులు ధాన్యం కొనుగోళ్లు, రవాణా తదితర సంబంధిత విషయాలలో సమస్యలు ఉంటే వెంటనే 7995050789 హెల్ప్ లైన్ నెంబర్ కు కాల్ చేయాల్సిందిగా కలెక్టర్ తెలిపారు,

కలెక్టర్ వెంట డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు, డీఎస్ఓ రమేష్, డీఎం సివిల్ సప్లై నరసింహారావు, తహసిల్దార్లు, బాలకిషన్, రాజేశ్వరరావు, ఎంపీడీవో వైష్ణవి, సంబంధిత సిబ్బంది ఉన్నారు.

# అనంతరం గ్రామ రైతులు బిట్లో వడ్లు పోసి 20 రోజులు అవుతుంది...





- కొనుగోలు కేంద్రం ప్రారంభించి 15 రోజులు అవుతుంది....
- ఇప్పటివరకు ఒక గింజ కూడా కొనుగోలు కాలేదు...

**జనసముద్రం న్యూస్( జగిత్యాల నియోజకవర్గం మే 6)**

జగిత్యాల రూరల్ మండలం అనంతరం గ్రామంలోని ఐకెపి వరి ధాన్య కొనుగోలు సెంటర్ ను పరిశీలించిన జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ గారు.

పంట చేతికొచ్చి 20 రోజులై కొనుగోలు సెంటర్ ను ఎమ్మెల్యే గారు 15 రోజుల కింద ప్రారంభించిన కూడా ఇప్పటివరకు ఒక్క గింజ కూడా కొనుగోలు చేయలేదని అన్నారు. రైతులంటే ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని అన్నారు. ఎన్నికల సమయంలో రైతు డిక్లరేషన్ పేరిట పెద్దపెద్ద మోసపూరిత మాటలు చెప్పి ఇప్పుడు కనీసం రైతు పండించిన పంట కొనుగోలు చేయలేని స్థితిలో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది అని అన్నారు. సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే కొనుగోలు ప్రారంభించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బి. ఆర్. ఎస్.నాయకులు అయిల్నేని ఆనంద్ రావు మోహన్ శ్రీపాల్ జలంధర్ రాజమల్లు మల్లేశం గంగాధర్ తిరుపతి సత్తన్న భాగ్య మల్లయ్య రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బయ్యారం సొసైటీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన మూల మధుకర్ రెడ్డి:

- రైతు సంక్షేమమే నా ప్రథమ కర్తవ్యం

**మహబూబబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 6**

మహబూబబాద్ జిల్లా బయ్యారం మండలంలో బయ్యారం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం( పిఎసిఎస్ ) నూతన చైర్మన్‌గా మూల మధుకర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సొసైటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య సహకారంతో తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన నాయకులకు, సహకరించిన రైతు సోదరులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు ఈ సందర్భంగా వారు వెల్లడించిన ముఖ్య అంశాలురైతులకు అండగా: బయ్యారం మండలంలోని ప్రతి రైతుకు సొసైటీ ద్వారా అందే రుణాలు, ఎరువులు, విత్తనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటాం.పారదర్శక పాలన:సొసైటీ కార్యకలాపాల్లో పూర్తి పారదర్శకతను పాటిస్తూ, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నిరంతరం అందుబాటులో





ఉంటాం.ప్రభుత్వ పథకాలు: ప్రభుత్వం ప్రవేశపెట్టే రైతు సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లి, అర్హులైన ప్రతి రైతుకు లబ్ధి చేకూర్చడమే మా లక్ష్యం.అభివృద్ధి బాటలో సొసైటీ: పాలకవర్గ సభ్యుల సమన్వయంతో బయ్యారం సొసైటీని జిల్లాలోనే ఆదర్శవంతమైన సొసైటీగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, సొసైటీ డైరెక్టర్లు, రైతు నాయకులు మరియు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని మూల మధుకర్ రెడ్డి కి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాచనపల్లి నామాలపాడు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పర్షిక రాజు బానోత్ రాంబాబు అల్లెం కృష్ణ బొమ్మల పాండు రాజ్ షేక్ యూసఫ్ యల్లబోయిన జంపన్న తదితరులు పాల్గొన్నారు

# అక్రమ పశువుల రవాణాపై కఠిన చర్యలు : పోలీస్ హెచ్చరిక

- చెక్‌పోస్టుల వద్ద కట్టుదిట్టమైన భద్రతా చర్యలు
- ఎల్కతుర్తి సి ఐ పులి రమేష్ ఆద్వర్యంలో

**ఎల్కతుర్తి, మే 06(జనసముద్రం)**



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి సర్కిల్ పరిధిలో బక్రీద్ పండుగను పురస్కరించుకుని చట్టవ్యవస్థను కట్టుదిట్టం చేయడానికి ఎల్కతుర్తి మండల పరిధిలో పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు.ఈ మేరకు ఎల్కతుర్తి సర్కిల్ పరిధిలోని వంగర పోలీస్ స్టేషన్ పరిధిలో రాంనగర్ స్టేజ్ వద్ద, అలాగే ఎల్కతుర్తి మండలంలోని పెంచికల్పేట్ క్రాస్ రోడ్ సమీపంలో చెక్‌పోస్టులను ఏర్పాటు చేసినట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ పులి రమేష్ తెలిపారు.సీపీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు బక్రీద్ పండుగ ముగిసే వరకు ఈ చెక్‌పోస్టులు కొనసాగనున్నాయని పేర్కొన్నారు.గురువారం సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత చెక్‌పోస్టులను సందర్శించి తనిఖీ చేయనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా పోలీసు సిబ్బందికి పగడ్బందీగా విధులు నిర్వహించాలని, 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఆవులు, బర్రెలు వంటి పశువులను లారీలలో లేదా డీసీఎంలలో అక్రమంగా తరలిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అలాంటి ఘటనలు జరగకుండా చెక్‌పోస్టుల వద్ద కఠిన తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నరసింహారావు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి,

**●మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 6, 2026:**

వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేసి రైతులకు నగదు చెల్లింపులు త్వరగా పూర్తి చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళ, పౌరసరఫరాల శాఖ అధికారులు, రవాణా గుత్తేదారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి రైతులకు నగదు చెల్లింపు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. మంచిర్యాల జిల్లాలో కొనసాగుతున్న వరి కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సజావుగా కొనుగోలు పూర్తి చేయాలని తెలిపారు. జిల్లాలో గోదాములను తక్షణమే ప్రారంభించి, ప్రస్తుతం కొనుగోలు చేస్తున్న ధాన్యాన్ని నిల్వ చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఇప్పటివరకు 10 రైస్ మిల్లులు పని చేస్తున్నాయని, సుముఖ్ గోదాం సామర్థ్యం 20 వేల మెట్రిక్ టన్నులు ఉండగా, ఇతర గోదాముల సామర్థ్యం మొత్తం 61 వేల మెట్రిక్ టన్నులుగా ఉందని తెలిపారు. ఈ సామర్థ్యాన్ని పూర్తిగా వినియోగిస్తూ నిల్వలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వం రైస్ మిల్లర్లకు మిల్లింగ్ చార్జీలు ఇప్పటికే విడుదల చేసినందున మిల్లర్లు ఆలస్యం చేయకుండా



బిల్లుల ప్రకారం వరి ధాన్యం తీసుకుని మిల్లింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. మిల్లుల బ్యాంక్ గ్యారంటీలను సమీక్షించి, అర్హత ఉన్న మిల్లులకు వరి ధాన్యం విడుదల చేయాలని, జిల్లాలో మిల్లింగ్ సామర్థ్యాన్ని మరింత పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, రవాణా వాహనాలను మిల్లులకు తగిన విధంగా కేటాయించి, వరి ధాన్యం రవాణా, అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకొచ్చే వరి తప్పనిసరిగా శుభ్రపరచి, నాణ్యత ప్రమాణాలను పాటించాలని తెలిపారు. ఈ సంవత్సరం జిల్లాలో సన్నాల సాగు 90 శాతానికి పైగా ఉన్నందున, కొనుగోలు పరిమాణాన్ని గత సంవత్సరాల కంటే మరింత పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి అంతరాయాలు రాకుండా, హమాలి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని తెలిపారు. జిల్లాలో అందుబాటులో ఉన్న గోనె సంచులను మిల్లర్లు పరస్పర అవగాహనతో అవసరమైన చోట వినియోగించుకోవాలని, గోనె సంచుల కొరత ఎక్కడా లేకుండా చూసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తమ బాధ్యతలను క్రమంగా నిర్వర్తిస్తూ, రైతుల నుంచి వరి ధాన్యం కొనుగోలును పారదర్శకంగా చేపట్టి సమయానికి పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో వరి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి, రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో చెల్లింపులు జరిగేలా సంబంధిత విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. అనంతరం జిల్లా సహకార శాఖ అధికారులతో వరి ధాన్యం కొనుగోలు పై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. జిల్లాలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా, వేగవంతంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాలను పరిశీలించి కొనుగోలు చేయాలని తెలిపారు. ఈ సంవత్సరంలో జిల్లాలో వరి ధాన్యం దిగుబడి అంచనా సుమారు 1 లక్ష 50 వేల మెట్రిక్ టన్నుల నుండి 2 లక్షల మెట్రిక్ టన్నుల వరకు వచ్చే అవకాశం ఉందని, కొనుగోలు కేంద్రాలలో వరి శుభ్రపరిచే యంత్రాలను ఏర్పాటు చేసి, రైతులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో హమాలి చార్జీలకు సంబంధించి ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. రవాణా గుత్తేదారులతో కుదుర్చుకున్న ఒప్పందాలు పూర్తైన తరువాత మాత్రమే రవాణా చార్జీలు చెల్లించబడతాయని తెలిపారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించి, రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సమయానికి సేవలు అందేలా సహకార శాఖ, సంబంధిత విభాగాలు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరులో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలు.. సేవా కార్యక్రమాలు





**మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, ఘనంగా జన్మదిన వేడుకలు**

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

మణుగూరు మండలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హాజరై, కార్యకర్తలు మరియు అభిమానులతో కలిసి ఆనందంగా పాల్గొన్నారు. సామాజిక సేవలో భాగంగా కార్యకర్తలు రక్తదానం నిర్వహించగా, నియోజకవర్గ ప్రజలకు అన్నదానం కూడా నిర్వహించడం విశేషంగా నిలిచింది. ఎమ్మెల్యే సేవలను కొనియాడుతూ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, టౌన్ అధ్యక్షులు, జిల్లా ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, స్థానిక నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైద్యులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలి

**●ధాన్యం కొనుగోల్లాలో వేగం పెంచి రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి**

**●జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరిష్**

**జన సముద్రం న్యూస్ రిపోర్టర్ గంగారం మే 6.**

వైద్యులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ మంచి సేవలు అందించాలని ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచి రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరిస్ అన్నారు. ఈరోజు జిల్లా కలెక్టర్ మహబూబాద్ జిల్లా గంగారం మండలంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి ఇన్ పేషెంట్ ఔట్ పేషెంట్ మందుల స్టాక్ సిబ్బంది హాజరు రిజిస్టర్ లను పరిసరాలను పరిశీలించారు. తనిఖీ సమయంలో డ్యూటీలో 4 గురు సిబ్బంది ఉండటంతో కలెక్టర్ మిగతా సిబ్బంది ఎందుకు లేరని మందలించారు ఆసుపత్రిలో



చికిత్స పొందుతున్న వారితో కలెక్టర్ స్వయంగా మాట్లాడి వైద్యులు అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత వేసవికాల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు సబ్ సెంటర్ వారీగా వైద్యులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని వేసవి తీవ్రత లో తీసుకోవలసిన జాగ్రత్తలను ప్రజలకు తెలియపరచాలని ఓఆర్ఎస్ మందులు సిద్ధంగా ఉంచుకోవాలని అవసరం ఉన్నచోట వేసవి మెడికల్ క్యాంపులు నిర్వహించాలని జిల్లాలో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించి మాత శిశు నిర్ధారణ పరీక్షలపై ప్రత్యేక నిగా పెట్టి గమనిస్తూ ఉండాలని హిట్ వే ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి అవసరమైతే తప్ప బయటికి వెళ్లకుండా చూడాలని వైద్యులు షెడ్యూల్ ప్రకారం వైద్య సేవలు కొనసాగించాలని అన్నారు. జిల్లావ్యాప్తంగా సహకార 151 ఐకెపి 53 మెప్మా ఒకటి గిరిజన కార్పొరేషన్ ఎనిమిది శాఖల ఆధ్వర్యంలో మొత్తం 213 కేంద్రాలు నిర్వహించడం జరుగుతుందని అట్టి కేంద్రాల ద్వారా జిల్లాలో ఇప్పటివరకు 22 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించడం జరిగిందన్నారు జిల్లా లక్ష్యం పూర్తి చేయుటకు అధికారులందరూ సమన్వయంతో పనిచేసి రైతులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చర్యలు తీసుకోవాలని కేంద్రాల నిర్వహణ ధాన్యం కొనుగోల్లాలో రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు కలెక్టరేట్లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి తద్వారా వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించడం జరుగుతుందన్నారు ఏమైనా అత్యవసర పరిస్థితులు దాన్యం కొనుగోలు రవాణా తదితర సంబంధిత విషయాలలో సమస్యలు ఉంటే వెంటనే 799 50 50789 హెల్ప్ లైన్ నంబర్ కు కాల్ చేయాల్సిందిగా కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు డిఎస్ఓ రమేష్ డిఎం సివిల్ సప్లై నరసింహ రావు గంగారం తహసిల్దార్ బాలకిషన్ గంగారం ఎస్సై కోటేశ్వరరావు పోలీస్ సిబ్బంది. ఎంపీడీవో డి వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బీరప్ప కామరాతి దేవతల ప్రతిష్ట మహోత్సవాలు ప్రారంభం





**జన సముద్రం న్యూస్, కోహెడ, మే 6: (కోహెడ ప్రసాదరావు)**

సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన బీరప్ప దేవాలయంలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. అక్క మహంకాళి అమ్మ, కామరాతి సహిత బీరప్ప స్వామి విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా బుధవారం నుండి మూడు రోజులపాటు వైదిక పూజా కార్యక్రమాలు కొనసాగనున్నాయి. స్థానిక కుర్మ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఈ కార్యక్రమంలో వైదిక పూజ ప్రతిష్టా కార్యక్రమాన్ని బ్రహ్మశ్రీ డాక్టర్ కోహెడ ప్రసాదరావు శర్మ వైదిక నిర్వహణలో బ్రహ్మశ్రీ బొంధుగుల విద్యా ధర్ శర్మ, తనికెళ్ళ సందీప్ శర్మ , దుగ్గిరాలఈశ్వర శర్మ, దేశపతికార్తికేయ శర్మ లు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాల్ని నిర్వహించారు. గణపతి పూజ స్వస్తి పుణ్యాహావాచనము వాస్తు మండల, నవగ్రహ మండల, యోగినీ దేవత, ప్రధాన దేవతల అవాహన పూజలు నిర్వహించి అనంతరం యాగశాల ప్రవేశం అగ్ని ప్రతిష్ట, ఆవాహిక దేవతల హవనం నిర్వహించారు, అనంతరం బీరప్ప, కామరాతి, అక్క మహంకాళి అమ్మ రాతి విగ్రహాలకు జలాధివాసం పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కుర్మ సంఘం అధ్యక్షులు చుక్క అశోక్, సంఘం నాయకులు ముత్త కనకయ్య, దేవుని లక్ష్మణ్, ఓరగల సంపత్, ఒరుగల రాజయ్య , యాద అశోక్, సూరు వెంకటయ్య, ఉడిగే దశరథం, చుక్క శంకర్ చుక్క రాజు ఒరుగల రాజకుమార్ లతోపాటు కురుమ కుల బాంధవులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కేంద్ర సహాయక మంత్రివ రేవంత్ రెడ్డి కి సహాయక మంత్రివ

**●పాన్ డబ్బాల కాడ మాట్లాడినట్టు మాట్లాడి మీ విలువ తగ్గించుకోకు**

**●దావ వసంత సురేష్**

**●ఈ రోజు జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ గారు బి.ఆర్.ఎస్.నాయకులతో కలిసి మీడియా సమావేశంలో పాల్గొన్నారు.**

**●ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...**

కేంద్ర సహాయ మంత్రిగా వ్యవహరిస్తూ... పాన్ డబ్బాల కాడ మాట్లాడుకున్నట్టు ఇదేం భాష... బిజెపి క్రమశిక్షణ గల పార్టీ అంటారు.. మోడీ అమిత్ షా లు ఇలానే మాట్లాడమని చెప్పారా.. రాజకీయాలు మాట్లాడమంటే వ్యక్తిగత దుషణ భూతులు మాట్లాడటం మీ సహాయ మంత్రి పదవికి అవమానంగా లేదా..?ఒకసారి సరిచూసుకోవాలి బండి సంజయ్ కుమార్ గారు.

నీ ఇంటికి కూత వేటు దూరంలో కాల్పులు జరిగి దొంగలు నగలు అపహరించుకుపోతే స్పందించడం తప్పు..?.మీకు కేంద్ర సహాయ మంత్రి పదవి ఏ ఏ క్వాలిటీ చూసి ఇచ్చారో మాకైతే అర్థం కావడం లేదు.





నోటికొచ్చినట్లు ఒర్రుడే క్వాలిఫికేషన్ నా? ఒక ప్రతిపక్ష లీడర్ ను పట్టుకొని మీ ఇష్టం వచ్చినట్లు పాన్ పరాగ్ దూషణలు చేస్తే నిజం అబద్ధం అయిపోతుందా..? బండి అన్న.

ఈ చిల్లర దూషణలు, భాష నీ హోదాకు కళంకం తెచ్చిపెడుతుంది.. ఎందుకైనా మంచిదే ఒకసారి సరి చేసుకొని మాట్లాడాలి కేటీఆర్ ను కరీంనగర్ రానివ్వమని అనడం ఎంతవరకు సమంజసం... కరీంనగర్ ను మీకు రాష్ట్ర ప్రభుత్వం దత్తత ఇచ్చిందా..?. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మిమ్మల్ని ఏలుకోమని చెప్పారా...? కరీంనగర్లో లాండ్ ఆర్డర్ ఉండదా..?మీరు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా ఉన్నారు కదా.. ఈ మాత్రం జ్ఞానం లేకుండా నోటికొచ్చింది వాగడం మూలంగా మిమ్మల్ని మీరే తగ్గించుకున్న వారు అవుతారు. కేటీఆర్ రాజకీయ విమర్శలు చేశారు.. మీరు దానికి తిరిగి కౌంటర్ ఇవ్వాల్సింది పోయి నోటికొచ్చిన కూతలు సరైనది కాదు.. బూతులు మీకే కాదు బిఆర్ఎస్ కార్యకర్తలకు నాయకులకు అందరికీ వచ్చు.. క్రమశిక్షణ అడ్డం వచ్చి పెద్దలను గౌరవించడం నేర్చుకున్న మాకు వ్యక్తిత్వం అడ్డం వస్తుంది.. ఇప్పటికైనా కేటీఆర్ పట్ల మీరు చేసిన దూషణలు వెనక్కి తీసుకోవాలి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మీకున్న సన్నిహిత సంబంధాలు ను గుర్తు చేయగానే ఎందుకంత ఉలిక్కిపడుతున్నారు. నిప్పు లేనిదే పొగ రాదు కదా.. అంత తొందర ఎందుకు.. బంధాలు అనుబంధాలు అన్ని తేటతెల్లమవుతాయి.. సమయం వచ్చినప్పుడు నీ బండారం బయట పెట్టడం ఖాయం. కెసిఆర్ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యక్తిగత దూషణ చేసిముఖ్యమంత్రి అయ్యారు.. అయినా ఏ రోజు కూడా కేసీఆర్ రేవంత్ రెడ్డి పేరు తన నోటి వెంట పలకలేదు... అంటే ఆయన స్థాయికి ఈ చిల్లర మాటలు లెక్క కాదని దాని అర్థం. మీరు కూడా కేటీఆర్ పట్ల చేసిన దూషణలు అలాగే ఉంటారని భావిస్తాం.. మరోసారి కేటీఆర్ పై విమర్శలు చేస్తే కరీంనగర్ జిల్లాలో మీ దిష్టిబొమ్మల దాకా కార్యక్రమం ఉంటుంది జాగ్రత్త.

ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్. నాయకులు వెంకటేశ్వర్ రావు దేవేందర్ నాయక్ శీలం ప్రవీణ్ జున్ను రాజేందర్ గాజుల రాజేందర్ ఆనంద్ రావు సింగరావు సుధాకర్ శీలం సురేందర్ తుమ్మ గంగాధర్ నీలి ప్రతాప్ ఆడేపు సత్యం అనురాధ కళ్యాణి నవీన్ ఆరుముల్ల మానస శివకుమార్ టి.ఆర్. ఎస్. నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి రాంప్రసాద్ రెడ్డి పైన వైసిపి నాయకులు అసత్య ప్రచారాలు చేయడం మానుకోవాలి

**●యర్రగొల్ల రెడ్డెయ్య యాదవ్, పోలిరెడ్డి సుబ్బారెడ్డి**

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ మే 6**

ఇటీవల రాయచోటి పట్టణం పిడి ఆర్ కళ్యాణ మండపం వద్ద జరిగిన వివాదం లో మంత్రి మండి పల్లి రాంప్రసాద్ రెడ్డి అయన కుటుంబ సభ్యులకు ఎటువంటి వంటి ప్రమేయం లేకపోయినా బురద చల్లే ప్రయత్నం లో భాగంగా వైసిపి నాయకులు అసత్య ప్రచారాలు చేయడం మానుకోవాలని హెచ్చరిచారు ఈ సందర్భంగా అటవీ శాఖ కార్పొరేషన్ యర్రగొల్ల రెడ్డెయ్య యాదవ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం వచ్చినప్పటి నుండి కూడ రాయచోటి సమక్షం అభివృద్ధి అనే విధానంతోనే మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఆయన సోదరులు లక్ష్మీ ప్రసాద్ మేనల్లుడు మౌర్య రెడ్డి లు ముందుకు వెళ్తున్నారు ఈ నేపథ్యంలో డిటైర్డ్ విశ్రాంతి ఉద్యోది అయిన ఆదినారాయణ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వైసిపి నేత ఐనటువంటి దశథరామిరెడ్డి వారి ఇరువురు మధ్య గత కొన్ని సంవత్సరాలనుండి స్థల వివాదం జరుగున్న విషయం అందరికి తెలిసిందే ఐతే రెండు రోజుల ముందు వారి



ఇరువురి మధ్య ఘర్షణ పడటం జరిగింది అయితే అక్కడ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అనుచరులు అయన పైన దాడి చేసారని ఈ ఘటన వారి మేనల్లుడు మౌర్య రెడ్డి కి ఎటువంటి సంబంధం లేకపోయినా అక్కడికి వచ్చి దాడి చేపించారని వైసిపి నేత దశథ రామిరెడ్డి సతీమణి విజయమ్మ చేసిన ఆరోపణలు ఎటువంటి వాస్తవం లేదని అన్నారు

మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఆరోజు జరిగిన అభివృద్ధి కార్యక్రమంలో గృహ నిర్మాణశాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారది తో పాల్గొనగా వారి మేనల్లుడు వివాహ వేడుకలలో బిజీ గా ఉన్నారని అన్నారుఈ కార్యక్రమంలో బడుగు వాసు,గురుమూర్తి, మాజీ డీలర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# అత్యంత భారీ భద్రత ఏర్పాట్లు నడుమ చిన్న వెంకన్న హుండీ లెక్కింపు.

**●శ్రీవారి ఆదాయం రూ. 2.20 కోట్లు.**

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మే 6 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి హుండీ ఆదాయం అధిక మొత్తంలో లభించింది. హుండీల ఆదాయాన్ని ఆలయ అధికారులు ప్రమోద కళ్యాణ మండపంలో అత్యంత భారీ భద్రత ఏర్పాట్లు నడుమ ఆలయ అధికారులు హుండీలను బుధవారం తెరిచి



లెక్కించారు. గడిచిన 20 రోజులకు రూ.2,20,68,980/- బంగారం 0.141 గ్రాములు, వెండి 3.111 కేజీలు శ్రీవారి కానుకలుగా వచ్చాయన్నారు. చెల్లని పాత రూ.2000/- (12) పాత రూ. 1000/-(1)పాత రూ.500 (5నోట్లు) చెల్లని రూ. 27,500/- నోట్లతో పాటు 13 పలు విదేశీ కరెన్సీలు వచ్చాయని ఈవో వెంద్ర త్రినాథరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్ట్ ఎండోమెంట్ ఆఫీసర్ కే. శ్రీనివాసు ఏఈవోలు, సూపరింటెండెంట్లు, ఆలయ సిబ్బంది , ద్వారకాతిరుమల ఎస్సై సుధీర్, పోలీస్ సిబ్బంది,సేవాదళం తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ వికాస్ ఆధ్వర్యంలో గో ఉత్పత్తుల తయారీపై అవగాహన

**మొగల్తూరు మే 06 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**

పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు గ్రామంలో గ్రామ వికాస్ గో సేవా విభాగం ఆధ్వర్యంలో ఉత్పత్తుల తయారీ రక్షణ మరియు అవగాహన సదస్సు స్థానిక శ్రీ దత్త సాయి మందిరములో నిర్వహించారు. సదస్సులో ఆంధ్రప్రదేశ్ ప్రాంత గో సేవ సం యోజిక్ జి రామోజీ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవనం కొనసాగించాలంటే సర్వశ్రేష్ఠ పరిష్కారం గో ఉత్పత్తుల వాడకం మాత్రమేనని అన్నారు. గోవు ద్వారా లభించే పాలు పెరుగు వెన్న నెయ్యి మూత్రము మరియు పేద



అత్యంత అద్భుతమైన ఔషధ గుణములు కలిగి ఉన్నవని తెలిపారు. గో నిక్షేపాల ద్వారా ఆహార పదార్థాలు ఆయుర్వేద మందులు బొమ్మలు విగ్రహాలు, పూజ సామాగ్రి మరియు ప్రకృతి వ్యవసాయం కొరకు ఎరువులు క్రిమిసంహారక మందులు మొదలైన ఉత్పత్తులు అనేకం తయారు చేయడం జరుగుతుందని గుర్తు చేశారు. శిబిరం ద్వారా శిక్షణ నేర్చుకునే సభ్యులు పర్యావరణ రహిత సమాజం నిర్మాణం తో పాటు ఆర్థిక పరిపుష్టి తీసిన పయనించాలని ఆయన కోరారు. ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లా స్వావలంబిక ప్రముఖ సాధనాల శ్రీనివాస్, మొగల్తూరు శ్రీ దత్త సాయి మందిరం నిర్వాహకులు శెట్టి మోహన్రావు తదితరులు పాల్గొన్నారు.

# ఆమడగూరు మండలంలో 23,500ఎకరాల్లో మెగా సోలార్ కంపెనీ

**జనసముద్రం న్యూస్**

పుట్టపర్తి నియోజకవర్గాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసి వేలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి తెలిపారు. అమడగూరు మండలంలోనీ పూలకుంట్లపల్లి ,ఈడిగవారిపల్లి లో బుధవారం రెవిన్యూ అధికారులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా 526 మంది రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి మాట్లాడారు.నియోజకవర్గంలో సుమారు రూ.1 లక్షా 51వేల కోట్ల పెట్టుబడులతో భారీ పరిశ్రమలను స్థాపించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. అందులో భాగంగా మే 15న పుట్టపర్తిలో రూ.1 లక్ష కోట్లతో ఏరోనాటికల్ పరిశ్రమకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా శంకుస్థాపన జరగనుందనగత వైసిపి ప్రభుత్వంలో అమలు చేసిన విధానాల వల్ల భూ సమస్యలు పెరిగాయని విమర్శించారు. రైతుల భూములపై హక్కులు తగ్గేలా చేసిన ల్యాండ్ టైటిల్ యాక్ట్‌ను రద్దు చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు తొలి సంతకం చేశారని గుర్తు చేశారు. భూ సమస్యలు లేకుండా రైతులకు భద్రత కల్పించడమే కూటమి



ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.పేదలకు ఏ సమస్య వచ్చినా చంద్రబాబు నాయుడు ఇంటి పెద్ద కొడుకులా అండగా నిలుస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి సమానంగా అమలు అవుతున్నాయని తెలిపారు. నియోజకవర్గంలో 26 కోట్లతో సిసి రోడ్ల నిర్మాణాన్ని చేపట్టామని తెలిపారు అదే విధంగా మరో 35 కోట్లతో తారు రోడ్డు నిర్మాణ పనులు చేపట్టినట్లు వెల్లడించారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ 22 మాసాల్లోనే సుమారు 85 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలు నియోజకవర్గంలో చేపట్టినట్లు తెలిపారు. ఆమడ గూరు మండలంలో జెకె పల్లి పంచాయతీలో కందుకూరుపల్లికి వెళ్లే రహదారుల నిర్మాణానికి 1కోటి 14 లక్షలు, పూలకుంట్లపల్లి పంచాయతీలో మద్దేమ్మగుడిపల్లి నుంచి దూదర గట్లపల్లికి రూ.36 లక్షలు, దిన్నేమీద కొత్తపల్లి కు రోడ్డు సౌకర్యం కల్పించామని తెలిపారు.ఇంకా మూడేళ్లలో పుట్టపర్తి నియోజకవర్గంలో 193 చెరువులు, 2 రిజర్వాయర్లను కృష్ణా జలాలతో నింపుతామని హామీ ఇచ్చారు. ప్రతి గ్రామానికి మెరుగైన రహదారి సౌకర్యం కల్పిస్తామని చెప్పారు. అనంతరం పూలకుంటపల్లిలో 324 మంది రైతులకు ఈడిగవారిపల్లిలో 202 మంది రైతులకు రాజముద్ర కలిగిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతులమీదుగా పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సొసైటీ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు క్లస్టర్ కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి టిడిపి సీనియర్ నాయకులు సురేందర్ నియోజకవర్గ తెలుగు యువత కార్యదర్శి రామానుజులు టిడిపి అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ గుర్రంకొండ తిరుపాల్మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నంజప్ప , టీడీపీ యువ నాయకులు శ్యాం బాబు, చినగానీపల్లి వెంకటరెడ్డి, గోవిందు, రాజారెడ్డి , ప్రభాకర్ రెడ్డి , కుమార్ రెడ్డి రఘువీరారెడ్డి, రమణారెడ్డి, హనుమంతు రెడ్డి, రామచంద్రారెడ్డి గాజులపల్లి బాలు,శాంతమ్మ , రామానాయక్ , మండల తహసిల్దార్ మారుతి ప్రకాష్ ఏవో వెంకటరమణాచారి ఎంపీడీవో లోకనాథ్ రెడ్డి , రెవిన్యూ అధికారులు ఇతర శాఖ అధికారులు ,రైతులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నవోదయ విద్యాలయంలో అక్రమ ప్రవేశాలపై విచారణ

- **బనవాసి నవోదయ విద్యాలయ సమితిలో జరుగుతున్న అక్రమ ప్రవేశాలపై విచారణ జరిపించాలి**
- **బి"నవోదయ విద్యాలయ సమితి రీజినల్ ఆఫీస్ లో డిప్యూటీ కమిషనర్ కి విద్యార్థి సంఘాలు ఫిర్యాదు ,,**

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి ఎమ్మిగనూరు మే 6**

కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలంలోని బనవాసి నవోదయ విద్యాలయ సమితిలో జరుగుతున్న అక్రమ ప్రవేశాలపై పూర్తి విచారణ జరిపాలని బిసి, ఎస్సీ, ఎస్టి, మైనార్టీ విద్యార్థి సమాఖ్య,( ఖూఖీ× ) విద్యార్థి



సంఘాల ఆధ్వర్యంలో నవోదయ రీజనల్ డిప్యూటీ కమిషనర్ బి.చక్రపాణికి వినతి పత్రం అందజేశారు అనంతరం ఈ కార్యక్రమంను ఉద్దేశించి శేఖర్ నాయుడు, ఉదయ్ మాట్లాడుతూ నవోదయ ప్రవేశాలలో అనేక అవకతవకలు జరుగుతున్నాయని ఆధార్ కార్డును సైతం కోచింగ్ సెంటర్ల యాజమాన్యాలు తప్పుదోవ పట్టిస్తూ పిల్లల వయసును తారుమారు చేస్తూ ఒకటికి రెండుసార్లు నవోదయ ప్రవేశ పరీక్షకు ఒకటికి రెండు సార్లు అప్లై చేసి ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని గ్రామీణ ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులకు బోగస్ ట్రాన్స్ఫర్ సర్టిఫికెట్ (ో జ), లు రికార్డు షీట్స్ సృష్టించి నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్ష పేరుతో విద్యార్థులకు జరుగుతున్న అన్యాయాన్ని డిప్యూటీ కమిషనర్ కు వివరించి తక్షణమే బనవాసి నవోదయ విద్యాలయాల్లో ప్రవేశాలపై జరుగుతున్న అక్రమాల గురించి విచారణ కమిటీను ఆదేశించి విచారణ నిర్వహించవలసిందిగా , మరియు నవోదయ ప్రవేశ పరీక్ష రాసే విద్యార్థులకు దరఖాస్తు చేసే సమయంలో ఒకేసారి అప్లై చేయడానికి మాత్రమే దరఖాస్తు ఫారం ఉండే విధంగా సాఫ్ట్ వేర్ ను అప్డేట్ చేసి అర్హులైన పేద విద్యార్థులు అవకాశాలను దండుకుంటున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటూ, విద్యార్థులకు సీటు అందేలా చూడాలని , అదేవిధంగా రెండవసారి, మూడవ సారి ప్రవేశ పరీక్ష రాసే విద్యార్థుల అక్రమ ప్రవేశాలను అరికట్టి నవోదయ విద్యాలయ సమితిలో ఎటువంటి అక్రమ ప్రవేశాలకు చోటు లేకుండా పారదర్శకతను తీవ్రతను పరిగణలకు తీసుకొని ఉన్నతాధికారులు ప్రత్యేక బృందాలతో విచారణకు ఆదేశించి, కఠిన చర్యలు తీసుకోవాలని బీ సీ, ఎస్సీ, ఎస్టి , మైనార్టీ విద్యార్థి సమాఖ్య మరియు విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేయడం జరిగింది..

# వ్యవసాయ కూలీలకు అండగా ఎమ్మెల్యే

# మద్దిపాటి వెంకటరాజు: తక్షణ సాయం పంపిణీ.





దేవరపల్లి మండలం చిన్నాయిగూడెం సమీపంలో చోటుచేసుకున్న ఆటో ప్రమాద బాధితులను గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు పరామర్శించారు. ప్రమాదంలో గాయపడి కొయ్యలగూడెం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వ్యవసాయ కూలీలను ఆయన బుధవారం కలిసి, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ప్రమాదం జరిగిన సమయంలో ఎమ్మెల్యే యార్నగూడెం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. చిన్నాయిగూడెం కార్యకర్తల ద్వారా ప్రమాద వార్త తెలిసిన వెంటనే, ఆయన తన కార్యక్రమాలను రద్దు చేసుకుని హుటాహుటిన ఆసుపత్రికి చేరుకున్నారు. క్షతగాత్రులకు అందుతున్న వైద్య సేవలను డాక్టర్లను అడిగి తెలుసుకున్న ఆయన, మెరుగైన చికిత్స అందించాలని ఆదేశించారు.

రూ. 10,000 ఆర్థిక సాయం, నిత్యావసరాల పంపిణీ ప్రమాదం కారణంగా ఉపాధి కోల్పోయిన పేద కుటుంబాలను ఎమ్మెల్యే ఉదారంగా ఆదుకున్నారు. బాధితుల కుటుంబాలకు తక్షణ సాయం కింద రూ. 10,000/- నగదును అందజేశారు.గాయాల కారణంగా నెల రోజుల పాటు పనులకు వెళ్లలేని పరిస్థితిని గమనించి, ఆ కుటుంబాలకు నెల రోజులకు సరిపడా నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు.

కూటమి ప్రభుత్వ లక్ష్యం ఇదే..

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, బాధితులు ఎవరూ ధైర్యం కోల్పోవద్దని, వారికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. "ఆపదలో ఉన్న పేదవాడిని ఆదుకోవడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం" అని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యే చూపిన మానవత్వంపై బాధితులు మరియు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.




# కమర్షియల్ గ్యాస్ ధర వెంటనే తగ్గించాలని సిపిఐ ఆధ్వర్యంలో కమర్షియల్ గ్యాస్ సిలిండర్లతో రాస్తారోకో

- **కమర్షియల్ గ్యాస్ ధరలు వెంటనే తగ్గించకపోతే పోరాటం తప్పదు సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి డిమాండ్**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 6**



మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో కమర్షియల్ గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలని కోరుతూ కమర్షియల్ గ్యాస్ సిలిండర్ లతో జిల్లా కేంద్రంలోని స్థానిక శ్రీనివాస థియేటర్ సెంటర్లో రాస్తారోకో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూకమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర 993 రూపాయలు పెంచి భారం వేయడమే గాక

ఒక్క 2026 సంవత్సరంలోనే 84% వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరలు పెంచి

ప్రత్యక్షంగా ప్రజలు, విద్యార్థుల పై ఆహార వినియోగ అధిక ధరల భారం మోపుతున్న బిజెపి నరేంద్ర మోడీ చర్యలను ఖండించాలన్నారు ఐదు రాష్ట్రాల ఎన్నికల తర్వాత ఓట్లు వేసుకున్న బిజెపి హిస్టారీతిన కమర్షియల్ గ్యాస్ ధరలు పెంచిందన్నారు ఇటీవల కాలంలో పెట్రోల్ డీజిల్ కృత్రిమ కొరత బిజెపి సృష్టిస్తుందన్నారు నరేంద్ర మోడీ గద్దె దిగే వరకు సిపిఐ పోరాటం తప్పదన్నారు ముఖ్యంగా కమర్షియల్ గ్యాస్ ధర పెంచడం వల్ల చిన్నచిన్న హోటల్స్ ముఖ్యంగా టిఫిన్ సెంటర్లు చాయి సెంటర్లు హోటల్స్ అన్ని వర్గాల చిరు వ్యాపారస్తులపై కమర్షియల్ గ్యాస్ ధర భారం పడుతుందన్నారు వెంటనే తగ్గించాలన్నారు పెరిగిన కమర్షియల్ గ్యాస్ ధర వారం విద్యార్థులు అన్ని వర్గాల ప్రజలు పై పడుతుందన్నారు దేశవ్యాప్తంగా ఐదు రాష్ట్రాల్లో ఓట్లు దండుకున్న బిజెపి ఇప్పుడు ప్రజలపై నోట్ల భారం వేస్తుంది అన్నారు నరేంద్ర మోడీ పై దేశ ప్రజలు ఉద్యమించాలన్నారు కమర్షియల్ గ్యాస్ ధరలు పెంచి డొమెస్టిక్ గ్యాస్ ధర పెంచడానికి భాగంగానే కుట్ర ఉందన్నారు వెంటనే కమర్షియల్ గ్యాస్ ధర తగ్గించకపోతే ఆందోళనలు తప్పవని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పెరుగు కుమార్ చింతకుంట్ల వెంకన్న మామిండ్ల సాంబలక్ష్మి వెలుగు శ్రావణ్ కేదాసు రమేష్ వంకాయలపాటి చిరంజీవి పురం భాగ్యలక్ష్మి ఎర్రోజు పద్మ మంద శంకర్ నీలం వెంకటేశ్వర్లు తండా శ్రీనాథ్ చిర్రా లక్ష్మీనరసమ్మ ఐలయ్య మంద శ్రీను రాజు రమేష్ రాజు వెంకటమ్మ వీరమ్మ శ్రీకాంత్ బీదర్ ,, బండి వెంకటరాం నరసయ్య తదితరులు పాల్గొన్నారు

# సమయానికి విధులు - ప్రజలకు మెరుగైన సేవలు.

**- తాసిల్దార్ సమయపాలనలో కార్యాలయం పనులు వేగం.**

**-1100 టోల్ ఫ్రీ నెంబర్ కు ఓ వ్యక్తి ఫిర్యాదు.**

**-10 గంటలకు రావాల్సిన తహసిల్దార్ ఒక గంట ముందే రావడంతో ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు.**



**కుందుర్పి మే, 6,జనసముద్రం న్యూస్:**

కుందుర్పి మండల తాసిల్దార్ డి, ఓబులేష్ సమయపాలనతో కార్యాలయ పనితీరు గణనీయంగా మెరుగుపడింది. ప్రతి రోజు నిర్ణీత సమయానికి 10:00 సమయానికి కార్యాలయానికి హాజరవుతూ ప్రజలకు అందుబాటులో ఉంటున్న తహసీల్దార్, పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను త్వరితగతిన పరిష్కరిస్తున్నారు.

కార్యాలయంలో సిబ్బందికి కూడా సమయపాలనపై కట్టుదిట్టమైన సూచనలు ఇవ్వడంతో, ఉద్యోగులు క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తున్నారు. దీంతో రెవెన్యూ సంబంధిత సేవలుపట్టాదారు పాస్‌బుక్స్, ఆదాయ ధృవపత్రాలు, నివాస ధృవపత్రాలు వంటి పనులు వేగంగా పూర్తవుతున్నాయి.

ప్రజలు తమ సమస్యలను నేరుగా తహసీల్దార్‌కు తెలియజేసే అవకాశం కల్పించడంతో, ఫిర్యాదుల పరిష్కారం త్వరితంగా జరుగుతోంది. ఈ క్రమంలో ఒక వ్యక్తి 1100 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయడంతో కార్యాలయ పనితీరు మెరుగుపడటంతో గ్రామస్తులు సంతృప్తి వ్యక్తం చేశారు .

స్థానికులు మాట్లాడుతూ, "మునుపటి కంటే ఇప్పుడు పనులు త్వరగా జరుగుతున్నాయి. సమయానికి అధికారులు అందుబాటులో ఉండటం వల్ల మాకు ఎంతో సంతోషంగా ఉందని స్థానికులు తెలిపారు.

## తూర్పు చోడవరంలో వైభవంగా విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం..





**పాల్గొన్న ఎంపీ పురందేశ్వరి, ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు.**

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మే 6 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

నల్లజర్ల మండలం తూర్పు చోడవరం గ్రామంలో బుధవారం ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ శ్రీ విజయదుర్గ విశ్వేశ్వర సహిత అయ్యప్ప స్వామి వారి దివ్య విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం భక్తుల జయ జయ ధ్వానాల మధ్య అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది.

ఈ వేడుకకు రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి, గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఆలయానికి చేరుకున్న వారికి గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు ఘనస్వాగతం పలికారు. అనంతరం వారు స్వామివార్లను దర్శించుకుని, నిర్వహించిన ప్రత్యేక పూజలు మరియు హోమాల్లో పాల్గొన్నారు. అర్చకులు వారికి తీర్థప్రసాదాలు అందజేసి, ఆశీర్వచనం పలికారు. అనంతరం ఎంపీ పురందేశ్వరి , ఎమ్మెల్యే వెంకటరాజు మాట్లాడుతూ.. గ్రామంలో ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం శుభపరిణామమని కొనియాడారు. విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం సందర్భంగా భవిష్యత్తులో ఆలయ అభివృద్ధికి తమ వంతు పూర్తి సహకారం మరియు మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని వారు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఆలయ కమిటీ ప్రతినిధులు,పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. విగ్రహ ప్రతిష్ఠ అనంతరం భక్తులకు భారీగా అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు.

# రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన..

- **రామాంజి కుటుంబానికి 25 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే జూలకంటి**

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, కారంపూడి, మే 6 ;**



రోడ్డు ప్రమాదంలో కారంపూడి కి చెందిన నెమలికంటి.రామాంజి మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి మృతి చెందిన రామాంజి కుటుంబానికి రూ. 25 వేలు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆర్థిక సాయం అందించారు. మంగళవారం రాత్రి తెలంగాణ వాడపల్లి నుండి కారంపూడి వస్తుండగా వేపకంపల్లి శివారులో ఆగి ఉన్న వరిగడ్డి ట్రాక్టర్ ను ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి తమ నాయకులతో మృతి చెందిన కుటుంబానికి బుధవారం ఆర్థిక సాయన్ని అందజేయించారు . అనంతరం విద్యార్థి చదువులకు అయ్యో ఖర్చును భరిస్తామని అన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మృతి చెందిన కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందంటు భరోసా కల్పించారు. వారికి అన్ని విధాలుగా కారంపూడి మండల నాయకులు ఎల్లప్పుడు అండగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోళ్ళ. సురేష్ యాదవ్, మునుగోటి సత్యం, చప్పిడి రాము, కారంపూడి పట్టణ టీడీపీ మాజీ అధ్యక్షుడు కటికల బాలకృష్ణ, తండా మస్తాన్ జానీ, ఎస్ పి ఆర్ కృష్ణ, కొండపల్లి సీతరామయ్య తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తిలో బాధిత కుటుంబానికి రూ.40 లక్షల ఎస్బిఐ భీమా చెక్కు అందజేత

## బీమా చేసుకో ధీమాగా ఉండు:ఎస్బిఐ రీజినల్ మేనేజర్ అబ్దుల్ రహీం షేక్




**ఎల్కతుర్తి మే 06 (జనసముద్రం)**
హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని చింతలపల్లి గ్రామానికి చెందిన చందుపట్ల విద్యాసాగర్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, ఆయన తీసుకున్న బీమా పాలసీ ఆధారంగా కుటుంబ సభ్యులకు రూ.40 లక్షల భీమా చెక్కును ఎస్బిఐ అధికారులు అందజేశారు. ఈ చెక్కును ఎస్బిఐ రీజినల్ మేనేజర్ అబ్దుల్ రహీం షేక్ కుటుంబ సభ్యులకు అందించి సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అబ్దుల్ రహీం షేక్ మాట్లాడుతూ ప్రతి కుటుంబం భవిష్యత్ భద్రత కోసం తప్పనిసరిగా బీమా పాలసీ తీసుకోవాలని సూచించారు. సంవత్సరానికి కేవలం రూ.3,000 చెల్లించడం ద్వారా రూ.60 లక్షల వరకు ప్రమాద బీమా కవరేజ్ పొందవచ్చని వివరించారు. రోడ్డు ప్రమాదాలు మాత్రమే కాకుండా విద్యుత్ షాక్, వరదలు, పాముకాటు వంటి అనుకోని ప్రమాదాలకు కూడా ఈ బీమా వర్తిస్తుందని తెలిపారు. ప్రమాదవశాత్తు మరణం మాత్రమే కాకుండా పూర్తి లేదా పాక్షిక వైకల్యం, అవయవ నష్టం, అంబులెన్స్ ఖర్చులు, పిల్లల విద్యకు సహాయం వంటి అనేక ప్రయోజనాలు ఈ పథకంలో ఉన్నాయని పేర్కొన్నారు. వైకల్య తీవ్రతను బట్టి 25 శాతం నుంచి 100 శాతం వరకు పరిహారం అందిస్తారని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు అధికారులు సౌమ్య, రవికుమార్, అంబాల సుమన్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద బాధితులకు 'పీఎం-రాహత్' వరం:

## రూ.1.5 లక్షల వరకు ఉచిత వైద్యం

**- గోల్డెన్ అవర్‌లో స్పందిస్తే ప్రాణాపాయం నుంచి రక్షణ.**
**- సహాయం చేసిన వారికి రూ.25 వేల నగదు బహుమతి.**
**- మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ గారు.**



**జనసముద్రం న్యూస్, మదనపల్లి, మే 06:**
రోడ్డు ప్రమాదానికి గురైన బాధితులకు అత్యవసర సమయాల్లో మెరుగైన వైద్యం అందించి ప్రాణాలు కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'పీఎం-రాహత్' (రావీ-=ూనారూ) పథకం ఒక గొప్ప వరమని, అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ గారు పేర్కొన్నారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఈ పథకానికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. రోడ్డు ప్రమాదాల్లో మరణాల రేటును తగ్గించడమే లక్ష్యంగా ఈ 'నగదు రహిత చికిత్స' (Cashless Treatment) విధానాన్ని అమలు చేస్తున్నట్లు ఆయన వివరించారు.
గోల్డెన్ అవర్.. ప్రాణాలకు ఆధారం!
ప్రమాదం జరిగిన మొదటి 60 నిమిషాలను (గోల్డెన్ అవర్) అత్యంత కీలకమైనదిగా ఎస్పీ అభివర్ణించారు. ఈ సమయంలో బాధితుడికి సరైన వైద్యం అందితే ప్రాణాలు నిలిచే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. "ప్రమాదం జరిగిన వెంటనే భయపడకుండా 112 నంబర్‌కు ఫోన్ చేస్తే అంబులెన్స్ సేవలు అందుబాటులోకి వస్తాయి. బాధితులను వెంటనే నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో చేర్చి చికిత్స ప్రారంభించవచ్చు" అని ఎస్పీ తెలిపారు.

**పథకం విశేషాలు ఇలా ఉన్నాయి..**
ఉచిత చికిత్స:
ప్రమాదానికి గురైన వ్యక్తికి గుర్తింపు పొందిన ఆసుపత్రుల్లో గరిష్టంగా రూ.1.5 లక్షల వరకు ఉచిత వైద్యం అందించబడుతుంది.

**ఏడు రోజుల పరిమితి:**
ప్రమాదం జరిగిన రోజు నుండి వరుసగా 7 రోజుల పాటు నగదు చెల్లించాల్సిన అవసరం లేకుండా చికిత్స పొందవచ్చు.

**ఎవరెవరు అర్హులు?:**
రోడ్డుపై నడిచే పాదచారులు, సైకిల్ దారులు, ద్విచక్ర వాహనదారులు, డ్రైవర్లు మరియు విదేశీయులు సైతం ఈ పథకానికి అర్హులే.

**నిబంధన:**
ప్రమాదం జరిగిన అనంతరం వీలైనంత త్వరగా, సాధారణంగా 24 గంటల లోపు బాధితుడిని ఆసుపత్రిలో చేర్చితే పథకం ప్రయోజనాలు సంపూర్ణంగా పొందే అవకాశం ఉంటుంది.
సహాయం చేసే వారికి 'రక్ష'.. నగదు బహుమతి: ప్రమాద బాధితులను ఆసుపత్రికి తరలించే 'గుడ్ సమారిటన్ (రహ-వీర్)'లకు ప్రభుత్వం నుంచి పూర్తి రక్షణ ఉంటుందని ఎస్పీ స్పష్టం చేశారు. బాధితులను కాపాడిన వారికి పోలీసుల నుంచి ఎటువంటి ఇబ్బందులు ఉండవని, పైగా వారి సాహసాన్ని గుర్తిస్తూ ప్రభుత్వం రూ.25,000 వరకు నగదు బహుమతిని అందజేస్తుందని ఆయన వెల్లడించారు. పోలీసు శాఖకు సమాచారం అందిన 24 గంటల్లోనే ప్రమాద ధృవీకరణ ప్రక్రియ పూర్తి చేసి, వైద్య ఆరోగ్య శాఖతో సమన్వయం చేసుకుంటామని చెప్పారు.

**ఎస్పీ గారి విజ్ఞప్తి**
"మీ ఒక్క అడుగు ఒక ప్రాణాన్ని నిలబెడుతుంది. రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు సాక్ష్యంగా ఉండాల్సి వస్తుందని భయపడకండి. మానవత్వంతో స్పందించి బాధితులను ఆసుపత్రికి తరలించి పీఎం-రాహత్ పథకాన్ని సద్వినియోగం చేసుకునేలా చూడాలి" అని జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# విపరీతంగా పెంచిన కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల ధరలను తగ్గించాలి

**- గృహాలకి ఉచితంగా ఇస్తున్న గ్యాస్ సిలిండర్లలను 3 నుండి 5 కి పెంచాలి**
**- పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలి**
**- సిపిఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు డిమాండ్**





**జనసముద్రంన్యూస్, నర్సరావుపేట, పల్నాడు జిల్లా, మే 6 :**
సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా నర్సరావుపేట పట్టణంలోని ఏంజెల్ టాకీస్ దగ్గర పెంచినటువంటి కమర్షియల్ వంట గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేద, మధ్యతరగతి ప్రజల పైన మరిన్ని భారాలు మోపుతున్నాయని, విపరీతంగా గ్యాస్ సిలిండర్ల ధరలను పెంచుతున్నారని, బడా పారిశ్రామికవేత్తలకు రాయితీ లిస్తూ పేద ప్రజలను, మధ్యతరగతి ప్రజలను దోచుకు తింటున్నారని, కమ్యూనిస్టు పార్టీ చేసే పోరాటాలకి ప్రజల మద్దతు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పలపాడు రంగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వైదన వెంకట్, సిపిఐ నాయకులు సిహెచ్ నాగేశ్వరావు, సూర్యా భాస్కర్, సూరి, చందు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మహానాడు కార్యక్రమానికి భూమి పూజ

## హాజరైన మంత్రులు, పార్లమెంటు మెంబర్, శాసనసభ్యులు, కార్పొరేషన్ చైర్మన్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు

**నెల్లూరు, మే 7, జన సముద్రం జిల్లా ప్రతినిధి.**
తెలుగుదేశం పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోయే మహానాడు కార్యక్రమానికి శు భారంభంగా నెల్లూరు జిల్లా ఇఫ్కో కిసాన్ సెజ్ ప్రాంగణంలో భూమి పూజ కార్యక్రమం బుధవారం వైభవంగా జరిగింది.
మే 27, 28, 29 తేదీలలో జరిగే ఈ మహానాడు భూమి పూజ కార్యక్రమంలో రాష్ట్ర రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు
మంత్రులు నారాయణ , ఆనం రామనారాయణ రెడ్డి , ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , ఎమ్మెల్యేలు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి,కావ్య కృష్ణారెడ్డి కాకర్ల సురేష్ పాల్గొని భూమి పూజ



కార్యక్రమాన్ని విజయవంతం చేశారు
ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి కూడా పాల్గొని మహానాడు ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు



పార్టీ కార్యకర్తలు, నాయకులతో కలిసి ఏర్పాట్లను పరిశీలిస్తూ,ఈమహానాడుకార్యక్రమం విజయవంతం కావడానికి అవసరమైన అన్నిచర్యలు తీసుకుంటు న్నామని తెలిపారు.

# ప్రభుత్వానికి చెందినా ప్రతి సెంట్, ప్రతి అంగుళం భూమి ప్రజలకు చెందాల్సిందే

**- 11 వ డివిజన్ యన్ టి.ఆర్ నగర్ లో ప్రభుత్వ భూములు ఏవైనా అర్హులకు పట్టాలు ఇచ్చేలా సాద్యా సాద్యాలను పరిశీలించమని అధికారులకు ఆదేశం...**
**- అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కింద రాష్ట్రానికి మరో 14 వేల కోట్ల రూపాయలు మంజూరు కానున్నాయి**
**- అందులో నెల్లూరు అభివృద్ధికి 700 కోట్లు కేటాయించమని కోరాను....పురపాలక శాఖా మంత్రి డా.పొంగూరు నారాయణ.**





**నెల్లూరు, మే 6, జనసముద్రం జిల్లా ప్రతినిధి**
ప్రభుత్వానికి చెందినా బూమి ప్రతి సెంటు, ప్రతి అంగులం ప్రజలకు ఉపయోగ పడేలా కమ్యూనిటీ హాలులు, ఆసుపత్రులు, స్కూల్స్ వంటి మౌలిక సౌకర్యాలు అందించడానికే అని రాష్ట్ర పురపాలక శాఖా మంత్రి డా.పొంగూరు నారాయణ అన్నారు. భుదవారం మంత్రి నారాయణ నెల్లూరు నగరం లోని 11వడివిజన్ యన్.టి.ఆర్ నగర్ లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లిపాడు లోని ఎన్నికల సమయం లో పర్యటిస్తూ పలు సమస్యలు తన దృష్టికి తెచ్చారన్నారు. యన్.టి.ఆర్ నగర్ లో ప్రభుత్వ భూములు గుర్తించి పట్టాలు పంపిణి చేసేలా అవసరమైన చర్యాలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు సమగ్ర విచారణ చేయాలని సూచించారు. 2014-19 కాలంలో నెల్లూరు పట్టణ అభివృద్ధికి 5500 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని నేడు అంతకు మించి ఖర్చు చేయనున్నామన్నారు.
పేదలకు ఇంటి స్థలాలు పంపిణీ విషయమై అవసరమైతే ముఖ్యమంత్రి, కేబినేట్ దృష్టికి తీసుకువెళ్ళడం జరుగుతుందని అన్నారు. అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కింద రాష్ట్రానికి మరో 14 వేల కోట్ల రూపాయలు మంజూరు కానున్నాయి అని అందులో నెల్లూరు అభివృద్ధికి 700 కోట్లు కేటాయించమని కోరడం జరిగిందన్నారు. విమర్శలు చేసే వారు ఎవరైనా వాస్తవాలు సమాచార హక్కు చట్టం-2005 ద్వారా వాస్తవాలు తెలుసుకోవాలన్నారు. రాష్ట్రం లోని అన్ని మునిసిపాలిటీలను అన్ని విధాల అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు.
ఈ కార్యక్రమములో నగర పాలక సంస్థ అధికారులు, విధ్యుత్ శాఖ అధికారులు,మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తిలో "సూజాత బుక్ స్టాల్ అండ్ జనరల్ స్టోర్స్" ఘన ప్రారంభం

**- సర్పంచ్, ఎస్ఐ, ఎంఈఓల చేతుల మీదుగా రిబ్బన్ కటింగ్**
**- పెద్ద సంఖ్యలో పాల్గొన్న స్థానిక ప్రజలు, ప్రెస్ క్లబ్ సభ్యులు**





**ఎల్కతుర్తి మే 06 (జనసముద్రం)**
హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ముల్కనూర్ రోడ్డు, ఎస్‌బీఐ బ్యాంక్ సమీపంలో గురువారం నాడు నూతనంగా ఏర్పాటు చేసిన "సూజాత బుక్ స్టాల్ అండ్ జనరల్ స్టోర్స్"ను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎల్కతుర్తి సర్పంచ్ మునిగడప లావణ్య శేషు, ఎస్ఐ నరసింహారావు, ఎంఈఓ చదువుల సత్యనారాయణ, మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సాతూరి చంద్రమొగిళి ముఖ్య అతిథులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి స్టాల్‌ను ప్రారంభించారు. ఈ బుక్ స్టాల్‌ను అంబాలా ప్రవీణ్ కుమార్ ఏర్పాటు చేయగా, స్థానిక ప్రజలు మరియు విద్యార్థులకు అవసరమైన పాఠ్యపుస్తకాలు,
నోటుబుక్స్, ఇతర విద్యా సామగ్రి తక్కువ ధరలకు అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా మండలంలోని పాఠశాల విద్యార్థులకు ఉపయోగపడే విధంగా స్టాల్‌ను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగాసర్పంచ్ లావణ్య, ఎస్ఐ నరసింహారావు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సాతూరి చంద్రమౌళినిఘనంగా సత్కరించారు.
కార్యక్రమానికి హాజరైన అతిథులు బుక్ స్టాల్ విజయవంతం కావాలని ఆకాంక్షించారు.
కార్యక్రమంలో మండల ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు కందుకూరిరాజన్న,ఉపాధ్యక్షులుచిర్రఉదయచందర్, రామోజుసతీష్‌చారి, ప్రధానకార్యదర్శి సదానిరంజన్ సిద్ధాంతి, కోశాధికారి కందుకూరి మహేష్, కార్యదర్శులు కొలిపాక శ్రీనివాస్, జూపాక శ్రీనివాస్, బొంకూరి వంశీ, కర్రె తిరుపతి, నరేష్, బెంజంకి, ఎర్రోల్ల రాజబాబు, అడ్డూరి అనిల్, ఎర్రోల్ల సతీష్, చిలుముల ప్రమోద్, కంచర్ల సదానందం, అడ్డూరి శ్రీకాంత్, కిష్టయ్య, రాజేశ్వర్ రావు సభ్యులు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అన్నపురెడ్డిపల్లి లో ఘనంగా వెంకటేశ్వర స్వామివారి మహా కుంభాభిషేకం

## సతీ సమేతంగా హాజరైన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

### అయ్యప్ప స్వామి ప్రతిష్ఠా మహోత్సవం లో పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి:ఉబ్బనపల్లి ప్రసాద్ మే:06**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండలం అన్నపురెడ్డి గ్రామంలోని శ్రీశ్రీశ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో మహా కుంభాభిషేక మహోత్సవం అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది జరిగింది
శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్‌స్వామివారిఆధ్వర్యంలో వేద మంత్రోచ్చారణల నడుమ ఆగమ శాస్త్రానుసారంగా మహోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ మహోత్సవానికి రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి సతీ సమేతంగా హాజరయ్యారు ఆయనతో పాటు అశ్వారావుపేట శాసన సభ్యులు జారే ఆదినారాయణ జిల్లా కలెక్టర్ అంకిత్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన కలశాభిషేకం విశేష పూజలు అర్చన కార్యక్రమాలలో మంత్రి పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు పొందారు
మహోత్సవంలో భాగంగా అగ్ని ప్రతిష్ఠతో యజ్ఞ కార్యక్రమాలు ప్రారంభమై పుణ్యాహవాచనం వాస్తు శాంతి మహాసంకల్పం విశేష హోమాలు నిర్వహించబడ్డాయి అనంతరం కలశ స్థాపన చేసి వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య పవిత్ర తీర్థ జలాలతో కుంభాభిషేకం నిర్వహించారు ఆలయ



గోపురం విమానం ధ్వజస్తంభం గర్భగుడికి ప్రత్యేకంగా కుంభాభిషేకం జరిపారు స్వామివారికి పంచామృతాభిషేకం స్నపన తిరుమంజనం అర్చనలు అష్టోత్తర శతనామ పూజలు నిర్వహించగా పుష్పాలంకరణతో ఆలయం శోభాయమానంగా అలంకరించబడింది అనంతరం మహా మంగళహారతి తీర్థప్రసాదాల పంపిణీ అన్నదానం కార్యక్రమాలు నిర్వహించబడగా భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శనం పొందారు అనంతరం మంత్రి చండ్రుగొండ మండలం మద్దుకూరు గుంపెనలోని ఆనందగిరి గుట్టలపై భక్తుల సహకారంతో నిర్మితమైన శ్రీ శ్రీ శ్రీ ధర్మశాస్తా అయ్యప్ప స్వామి వారి దేవస్థానంలో నిర్వహించిన ప్రతిష్ఠా మహోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు ఈ మహోత్సవం 01-05-2026 నుండి 06-05-2026 వరకు వేద మంత్రోచ్చారణల నడుమ ఆగమ శాస్త్రానుసారంగా నిర్వహించబడింది ఇందులో భాగంగా అగ్ని ప్రతిష్ఠ మహాసంకల్పం యజ్ఞాలు విశేష హోమాలు కలశ స్థాపన ప్రతిష్ఠా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి
ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సతీ సమేతంగా జిల్లా కలెక్టర్ అంకిత్ తో కలసి మహోత్సవంలో పాల్గొని స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు పొందారు అనంతరం స్వామివారి అన్నప్రసాదాన్ని భక్తి శ్రద్ధలతో స్వీకరించారు కార్యక్రమం మొత్తం భక్తి భావంతో సాగగా ఆలయ పరిసరాలు స్వామియే శరణం అయ్యప్ప నినాదాలతో మార్మోగాయి
మహోత్సవాలుప్రశాంతంగాఎటువంటి అంతరాయం లేకుండా విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం పోలీసు శాఖ విస్తృత భద్రతా ఏర్పాట్లు చేపట్టాయి భక్తులకు తాగునీరు వైద్య సేవలు రవాణా పార్కింగ్ వంటి మౌలిక సదుపాయాలు సమర్థవంతంగా కల్పించబడ్డాయి
ఈ కార్యక్రమాలలో ప్రజాప్రతినిధులు అధికారులు ఆలయ ట్రస్టు సభ్యులు గ్రామ ప్రజలు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

## మైనారిటీ క్రైస్తవుల ఆస్తులకు ప్రభుత్వం రక్షణ కల్పించాలి : పులిమల రూబెన్ డిమాండ్



పులిమల రూబెన్
ఆమ్ ఆద్మీ పార్టీ పల్నాడు జిల్లా కన్వీనర్.

జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, వినుకొండ, మే 6 ;
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని క్రైస్తవుల స్థిరాస్తుల ఆక్రమణలు కొనసాగుతూనే ఉన్నాయి. ప్రస్తుతం పల్నాడు జిల్లా వినుకొండ పట్టణంలో ఉన్న స్థలాలపై అక్రమ ఆక్రమణదారులు కన్నేశారు. హైకోర్టు ఉత్తర్వులు ఉన్నా కూడా లెక్కచేయకుండా కట్టడాలు నిర్మిస్తున్నారు. మునిసిపల్ కమిషనర్ కూడా సదరు కోర్టు ఆజ్ఞలను ధిక్కరిస్తూ అక్రమార్కులకి అండగా ఉన్నారని, అక్రమ కట్టడాలకు సహకరిస్తున్నారని క్రైస్తవ ఆస్తుల పరిరక్షణ సమితి వారు ఆరోపిస్తున్నారు. ఈ విధంగా చట్టాలను ధిక్కరిస్తూ పోతే చివరికి మిగిలేది అరాచకమే అవుతుంది. ప్రజలకు ప్రభుత్వాల మీద నమ్మకం పోతుంది. ఎవరి ఆస్తులు వారు కాపాడుకునే పరిస్థితులను సృష్టించుకుంటారు. చావో రేవో తేల్చుకోవడానికి సిద్ధపడతారు. భౌతిక దాడులకు తెర లేపుతారు. అటువంటి పరిస్థితులు దాపరించినప్పుడు అందుకు ప్రభుత్వమే బాధ్యత వహించవలసి ఉంటుంది. కాబట్టి వెంటనే క్రైస్తవ ఆస్తుల పరిరక్షణ బాధ్యతను ప్రభుత్వం తీసుకొని హైకోర్టు వారిచ్చిన ఆర్డర్ను దిక్కరించి ఎటువంటి అనుమతి లేని కట్టడాలు నిర్మిస్తున్న వారిపై తగు చర్యలు తీసుకోవాలని, అంతేకాకుండా అక్రమ కట్టడాలకు సహకరిస్తున్న వినుకొండ మునిసిపాలిటీ కమిషనర్ పైన కూడా చట్ట పరమైన చర్యలు తీసుకొని క్రైస్తవ ఆస్తులను పరిరక్షించాలని, మైనారిటీ క్రైస్తవులకు రక్షణ కల్పించాలని ఆంధ్రప్రదేశ్ ఆమ్ ఆద్మీ పార్టీ పల్నాడు జిల్లా కన్వీనర్ పులిమల రూబెన్ డిమాండ్ చేస్తున్నారు.

## కెపె పాల్ ఒక కమెడియన్ : నవులూరి శివారెడ్డి

జనసముద్రంన్యూస్, మాచర్ల, మే 6;
ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేపే పాల్ ఒక కమెడియన్ అని మాజీ జై భారత్ నేషనల్ పార్టీ మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నవులూరి శివారెడ్డి అన్నారు. అతను చేసిన పని వల్ల దేశంలోని ఏ ట్రస్ట్ కి విరాళాలు రాకుండా పోయాయని అని శివారెడ్డి తెలిపారు. అలాగే తన వల్లే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో దళపతి విజయ్ విజయం సాధించాడని అనడం విడ్డూరంగా ఉందన్నారు శివారెడ్డి. విజయ్ తను చేసిన కృషి వల్లే ఈనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు అతనికి పట్టం కట్టారు అని నవులూరి శివారెడ్డి



కేప పాల్,
ప్రజాశాంతి పార్టీ అధ్యక్షులు.



నవులూరి శివారెడ్డి,
జై భారత్ నేషనల్ పార్టీ మాచర్ల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి.

పేర్కొన్నారు. ఈ సందర్భంగా విజయ్ కి శివారెడ్డి అభినందనలు తెలియజేశారు.

## 8వ వార్డు లో ఎమ్మెల్యే జూలకంటి సుడిగాలి పర్యటన





జనసముద్రంన్యూస్, మాచర్ల,మే 6 ;
పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని 8వ వార్డు నందు బుధవారం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సుడిగాలి పర్యటన చేసి.., స్థానికంగా ఉన్న సమస్యలను వార్డు ప్రజలను అడిగి తెలుసుకున్నాన్నారు.
ఈ సందర్భంగా వార్డులో జరగాల్సిన పలు అభివృద్ధి కార్యక్రమాలపై మున్సిపల్ అధికారులతో ఎమ్మెల్యే సమీక్షించడం జరిగింది.
ఈ పర్యటనలో మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి తోపాటు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పోరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు , మద్దిగపు చిన్న వెంకట్రామిరెడ్డి, చల్లా రాజారత్నం మరియు పలువురుకూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రకాశం జిల్లా మైనార్టీ విభాగంలో రెండు నియామకాలు

మార్కాపురం, మే 6 (జనసముద్రం న్యూస్)
ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్లో రెండు కీలక నియామకాలు చోటుచేసుకున్నాయి. జిల్లా మైనార్టీ డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్గా షేక్ అబ్దుల్ కలాం, కనిగిరి నియోజకవర్గ మైనార్టీ సెల్ చైర్మన్గా షేక్ మక్బూల్ను నియమించారు. బుధవారం మార్కాపురంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి ఇరువురికి నియామక పత్రాలు అందజేశారు.
కనిగిరి నియోజకవర్గ మైనార్టీ విభాగ చైర్మన్గా పనిచేస్తున్న అబ్దుల్ కలాం పార్టీ బలోపేతానికి చేసిన కృషిని గుర్తించి, జిల్లా వైస్ చైర్మన్గా పదోన్నతి కల్పించినట్లు తెలిపారు. ఈ నియామకాలు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ సైదా ఆదేశాల మేరకు



జరిగినట్లు వెల్లడించారు.
ఈ సందర్భంగా మహబూబ్ వలి మాట్లాడుతూ పార్టీ బలోపేతం, మైనారిటీల సంక్షేమం కోసం కృషి చేయాలని సూచించారు. నియమితులైన వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## దేవాలయాల అభివృద్ధికి నిధులు కేటాయింపు హర్షించదగ్గ విషయం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనందరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపిన నవులూరి శివారెడ్డి

జనసముద్రంన్యూస్, మాచర్ల, మే 6 ;
మాచర్ల నియోజకవర్గంలో దేవాలయాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం 12.2 కోట్లు నిధులు కేటాయించటం హర్షించదగ్గ విషయం అని మాజీ జై భారత్ నేషనల్ పార్టీ మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నవులూరి శివారెడ్డి అన్నారు. ఈ నిధులు కేటాయింపులకు కృషి చేసిన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కి శివారెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యంగా శివారెడ్డి సొంత గ్రామమైన రెంటచింతల మండలంలోని రెంటాల గ్రామంలో గల శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి దేవాలయం అభివృద్ధి కొరకు 2కోట్ల 20లక్షల రూపాయల చొప్పున నిధులు కేటాయించేలా కృషి చేసిన మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కి



ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



నవులూరి శివారెడ్డి

రెంటాల గ్రామం ప్రజల తరఫున మరియు తన తరుపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నాను అని శివారెడ్డి అన్నారు.

## జలధార కార్యక్రమంపై ప్రత్యేక కథనం



- జిల్లాలో వేగంగా జలధార పనులు
- చెరువులు, కాలువల మరమ్మతులతో పంటలకు సాఫీగా సాగునీరు
- భూగర్భజలాలు పెంచడమే లక్ష్యంగా ముమ్మరంగా మట్టిపనులు

నెల్లూరు, మే 6 : జనసముద్రం జిల్లా ప్రతినిధి
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "జలధార" కార్యక్రమం కింద నెల్లూరు జిల్లాలో చెరువులు, కాలువలు, చెక్డ్యాంల మరమ్మతులు, భూగర్భజలాలు పెంచేందుకు అవసరమైన మట్టి పనులపునరుద్ధరణవేగవంతంగాకొనసాగుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచి, భూగర్భ జలాల స్థాయిని మెరుగుపరిచి ప్రకృతి ప్రసాదించిన ప్రతి నీటిబొట్టును భద్రపరచుకోవడమే ప్రధాన లక్ష్యంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ఆదేశాల మేరకు అధికారులు సమగ్ర చర్యలు చేపడుతున్నారు.
జిల్లా వ్యాప్తంగా మొత్తం 1,777 పనులకు ఆమోదం లభించగా, వాటిలో 1,246 పనులు వివిధ దశల్లో పురోగతిలో ఉన్నాయి. ఈ పనుల కోసం సుమారు 58.05 కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. నీటివనరులను భద్రపరచుకునేందుకు గ్రామాల్లో చేపట్టిన ప్రతి పనిని కూడా 100రోజుల ప్రత్యేక కార్యాచరణతో పూర్తి చేసేందుకు జిల్లా నీటి యాజమన్యసంస్థ, పంచాయతీ అధికారులు స్థానిక రైతాంగాం సమన్వయంతో పనిచేస్తున్నారు.
గతనెల 6వ తేదీన జిల్లాలోని ఆత్మకూరు నియోజకవర్గం సంగంలో జలధార పనులను రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి లాంఛనంగాప్రారంభించగా,ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు రైతులతో కలిసి ప్రారంభించారు. జలధార కార్యక్రమంలో పూర్తిగా స్థానిక రైతాంగాన్ని భాగస్వామ్యం చేయాలనే లక్ష్యంతో గ్రామాల్లో మట్టిపనులను కూడా స్థానిక రైతాంగానికి కేటాయించి వారి సూచనల మేరకు పనులు చేపడుతుండడం పట్ల రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.
జిల్లాలో జరుగుతున్న జలధార పనుల్లో విభాగాల వారీగా చూస్తే కాలువల అభివృద్ధి పనులు అధికంగా ఉండగా, 1,267 పనుల్లో 889 పనులు కొనసాగుతున్నాయి. చెరువులు, సాంప్రదాయ నీటి వనరులకు సంబంధించి 430 పనుల్లో 287 పనులు ప్రగతిలో ఉన్నాయి. నీటి సంరక్షణకు సంబంధించిన 70 పనుల్లో 63 పనులు అమలవుతుండగా, ఫారం పాండ్లు, ఫిష్ పాండ్ల పునరుద్ధరణ పనులు కూడా చేపడుతున్నారు. ఈ పనుల ద్వారా చెరువుల పూడిక తొలగింపు, కాలువల శుభ్రపరచడం, నీటి ప్రవాహ మార్గాల పునరుద్ధరణ జరుగుతోంది. ఈ పనులన్నీ పూర్తయితే వర్షపు నీరు నిల్వ అయ్యే సామర్థ్యం పెరిగి, భూగర్భ జలాల మట్టం మెరుగుపడుతోంది. చెరువుల నుంచి తీసిన పూడికను పొలాల్లో వినియోగించడం వల్ల భూసారం పెరుగుతుండగా, రైతులకు నీటి లభ్యత మెరుగుపడి పంటల స్థిరత్వం పెరుగుతోంది. జలదార కార్యక్రమం ద్వారా గ్రామీణ నీటి వనరులు బలోపేతం అవుతుండటంతో జిల్లాలో వ్యవసాయ రంగానికి దీర్ఘకాలికంగా లాభాలు చేకూరే అవకాశాలు మెండుగా ఉన్నాయి.

**ప్రతి నీటిబొట్టును కాపాడుకోవడమే జలధార లక్ష్యం : కలెక్టర్**

"జలధార కార్యక్రమం ద్వారా గ్రామీణ నీటి వనరులను పునరుద్ధరించడం మాత్రమే కాకుండా, రైతులకు దీర్ఘకాలిక ప్రయోజనాలు అందించేలా పనులు చేపడుతున్నాం.
అన్ని పనులను సమయానికి పూర్తి చేసి, ప్రతి గ్రామంలో లభ్యమయ్యే ప్రతి నీటిబొట్టును కాపాడుకోవడం... నీటి భద్రత కల్పించడమే లక్ష్యం" అని కలెక్టర్ హిమాన్షు శుక్ల తెలిపారు. జిల్లాలో జలదార పనులు వేగవంతంగా కొనసాగుతున్న





నేపథ్యంలో, రాబోయే కాలంలో నీటి వనరుల స్థిరీకరణతో పాటు వ్యవసాయోత్పత్తి పెరుగుదలకు ఇది బలమైన ఆధారంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

**లబ్ధిదారుల అభిప్రాయాలు**

**జలధార పనులతో పంటలకు మేలు**

**- వెంకటేశ్వర్లు, నాగులవరం పంచాయతీ**

నా పేరు శ్రీ వెంకటేశ్వర్లు, నాగులవరం పంచాయతీ. నాగలివరం కల్చుట్టు కాంట్రాసేనయ్య కాలువలో ఉపాధి హామీ పథకం మరియు జలహారతి కార్యక్రమాల ద్వారా చేపట్టిన పనుల వల్ల పంట పొలాలకు, చెరువులకు నీరు సక్రమంగా చేరుతోంది. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులు సజావుగా జరుగుతున్నాయి. ఈ పనుల ద్వారా పంట పొలాలు సస్యశ్యామలంగా మారుతున్నాయి. ఇందుకు సంబంధిత అధికారులకు మా హృదయపూర్వక కృతజ్ఞతలు.

**మెట్ట ప్రాంతాల్లో భూగర్భ జలాలు పెరుగుతాయి**

**ఉమల్లిక, డీసిపల్లి గ్రామం**

నా పేరు మల్లిక. మాది డీసిపల్లి గ్రామం, మర్రిపాడు మండలం, నెల్లూరు జిల్లా. మాది మెట్ట ప్రాంతం. ఎటువంటి నీటి వసతి లేదు. గ్రామానికి జలధార పథకం కింద పూడికతీత, చెక్ డ్యాం పనులు, ఇతర పనులు మంజూరు అయ్యాయి. ఇవి మాకు ఎంతో ఉపయోగకరంగా మారాయి. వర్షపు నీటిని చెరువుల్లో, కాలువల్లో భద్రపరచుకునేందుకు ఈ పథకంద్వారా పూడికతీత పనులు జరుగుతున్నాయి. దీంతో మా ప్రాంతంలో భూగర్భ జలాలు బాగా పెరిగి నీటి కొరత తగ్గుతుంది. ఈ అవకాశం కల్పించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు జిల్లా కలెక్టర్ కు మా గ్రామ ప్రజల తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాము.

## ఏదులాబాద్ వడ్ల కొనుగోలు కేంద్రంలో అవ్యవస్థలు

## రైతుల నష్టంపై ఏనుగు సుదర్శన్ రెడ్డి ఆగ్రహం

జనసముద్రం న్యూస్ / మేడ్చల్ నియోజకవర్గ ప్రతినిధి:
మల్కాజ్ గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఏదులాబాద్ డివిజన్లో ఉన్న వడ్ల కొనుగోలు కేంద్రాన్ని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్,మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి సందర్శించి రైతులను పరామర్శించారు.నిన్న రాత్రి కురిసిన వర్షాలకు తడిసిపోయిన వడ్లను పరిశీలించి రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,రైతులు గత 2025 రోజులుగా కష్టపడి కోత తీసిన వడ్లను కేంద్రానికి తీసుకువచ్చి ఎండబెట్టినా,టోకెన్లు ఇచ్చిన తర్వాత కూడా సరైన సమయంలో తరలింపులు జరగకపోవడం వల్ల భారీ నష్టం వాటిల్లిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.నిన్నటి వర్షంతో తడిసిన ధాన్యం రైతులకు మరింత నష్టాన్ని కలిగించిందని తెలిపారు.అధికారులు కేవలం నామమాత్రంగా వచ్చి పరిశీలన చేసినట్లు నటించి,ఫోటోషూట్లకే



పరిమితమవుతున్నారని విమర్శించారు.కేంద్రంలో సరైన రవాణా సదుపాయం లేకపోవడం,
కూలీలు,రైతులకు తాగునీరు,విద్యుత్ వంటి కనీస సౌకర్యాలు కూడా అందుబాటులో లేవని అన్నారు.
ధాన్యం తూకం వేయేటప్పుడు కిలో నుంచి రెండు కిలోల వరకు కోత విధించడం వల్ల రైతులకు అదనపు నష్టం జరుగుతోందని ఆరోపించారు.గత రెండు సంవత్సరాలుగా మేడ్చల్ రైతులు ఇలాంటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని,
ఇప్పటివరకు రుణమాఫీ మరియు రైతు భరోసా అమలు సరిగా జరగలేదని పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం రైతుల కోసం 2389 రూపాయల మద్దతు ధర,సంచులు సుత్తిలి,కూలీల వేతనాలు ఇలా అనేక సదుపాయాలు అమలు చేస్తున్నప్పటికీ,రాష్ట్ర ప్రభుత్వంనిర్లక్ష్యంగావ్యవహరిస్తోందనివిమర్శించారు.
ఇకనైనా అధికారులు తక్షణమే స్పందించి
ఏదులాబాద్ వడ్ల కొనుగోలు కేంద్రంలో
సమస్యలను పరిష్కరించి,రైతుల గోసలను అర్థం చేసుకుని ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బట్టే శంకర్,మాజీ ఉప సర్పంచ్ మాయ నరేష్,ఘట్కేసర్ మండల ప్రధాన కార్యదర్శి రాచకట్ల శ్రీశైలం,గట్టుపల్లి మల్లేష్ ముదిరాజ్,ఎర్రోళ్ల మురళి,పూస వెంకటేష్,తోటకూర శ్రీనివాస్యాదవ్,మీగా హరికృష్ణ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## చింతలదేవి జాతీయ కామధేను బ్రీడింగ్ సెంటర్ అభివృద్ధికి ప్రత్యేక యాక్షన్ ప్లాన్ : మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

నెల్లూరు, మే 6, జనసముద్రం జిల్లా ప్రతినిధి
కావలిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో కొండాపురం మండలంలోని చింతలదేవి జాతీయ కామధేను పశు గణాభివృద్ధి సంస్థ అభివృద్ధిపై కావలి, ఉదయగిరి ఎమ్మెల్యేలు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి, కాకర్ల సురేష్తో కలిసి పశు సంవర్ధక శాఖ అధికారులతో ప్రత్యేకంగా సమావేశమైన మంత్రి ఆనం
రామనారాయణ రెడ్డి బ్రీడింగ్ సెంటర్ ప్రస్తుత స్థితిగతులు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులను మంత్రి ఆనంకు వివరించిన పశుసంవర్ధక శాఖ ఇన్చార్జి జాయింట్ డైరెక్టర్ మౌలిక వసతులు పనుల పురోగతి కోసం రాష్ట్ర ఏపీ ఎస్పై డిసి మేనేజింగ్ డైరెక్టర్ తిరుమల రావు మరియు పశు సంవర్ధక శాఖ డైరెక్టర్, రూరల్ వాటర్ సప్లై అధికారులతో మంత్రి ఆనం టెలికాన్ఫరెన్స్ చింతలదేవి పశు గణాభివృద్ధి కేంద్రాన్ని జాతీయస్థాయిలో ఆదర్శ క్షేత్రంగా తయారు చేస్తాం : ఆనం 2500 ఎకరాల్లో గల ఈ క్షేత్రాన్ని అద్భుతంగా అభివృద్ధి చేసి మేలు జాతి పశుసంపదను ఉత్పత్తి చేసి పాడి పరిశ్రమ



అభివృద్ధికి చర్యలు తీసుకుంటాం
ప్రస్తుతం 19 రకాల జాతుల పశువులు (గోవులు, ఎద్దులు) ఈ క్షేత్రంలో సంరక్షణలో ఉన్నాయి..వీటిని కాపాడుకుంటూ దేశీయ పశు జాతుల సంరక్షణ, అభివృద్ధి,పాలు ఉత్పత్తి, ఉత్పాదకత పెంపు,ఉన్నత జన్యు లక్షణాల అభివృద్ధికి వేగంగా చర్యలు తీసుకుంటాం.
బ్రీడింగ్ సెంటర్ కు నీటి సరఫరా పై ప్రత్యేక దృష్టి



సారిస్తాం జాతీయస్థాయిలో ఈ బ్రీడింగ్ సెంటర్ కు మంచి గుర్తింపు తీసుకొచ్చేందుకు పాడి పరిశ్రమ అభివృద్ధి, పాడి రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుంది
త్వరలోనే ఒక యాక్షన్ ప్లాన్ తయారుచేసి ఈ క్షేత్రం అభివృద్ధికి నిర్ణయం తీసుకుంటాం : మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి

# పట్టణ శివారు వాడల ప్రగతే ప్రభుత్వ ధ్యేయం..!

## -8,29వ వార్డుల్లో ఎమ్మెల్యే జూలకంటి సుడిగాలి పర్యటన

**జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,మే 06**

మాచర్ల పట్టణ శివారు వాడల ప్రగతే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఉద్ఘాటించారు. బుధవారం పట్టణంలో 8, 29 వ వార్డుల నందు సుడిగాలి పర్యటన చేశారు. రోడ్డు మార్గం సరిగా లేని ప్రాంతాల్లో ద్విచక్ర వాహనంపై పర్యటించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాచర్ల మున్సిపాలిటి అభివృద్ధికి ఇచ్చిన హామీ మేరకు పట్టణ సీసీ రోడ్లు, డ్రైనేజీల ఆధునీకరణకు మంజూరైన దాదాపు రూ. 5 కోట్ల నిధులకు సంబంధించిన పలు పనుల ప్రతిపాదనకు క్షేత్రస్థాయిలో వార్డుల్లో పర్యటించారు. స్థానికులను ముఖాముఖీగా కలుసుకుని, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాగు నీరు, రోడ్లు, వీధి దీపాలు, డ్రైనేజీ సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు సహకారంతో గత రెండు దశాబ్దాలుగా పడకేసిన అభివృద్ధిని పరుగులు పెట్టించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని చెప్పారు.





పనుల ప్రతిపాదనలపై మున్సినల్ అధికారులతో చర్చించారు.

**విద్యకు దూరం చేస్తే సహించను..!**

పట్టణంలో సుడిగాలి పర్యటన చేస్తున్న ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డికి 29వ వార్డులోని ఎరుకల కాలనీలో కొంత మంది బడి వీడిన పిల్లలను ఆయన గుర్తించారు. వారందరూ పాఠశాలకు వెళ్లడం లేదని తెలుసుకున్న ఎమ్మెల్యే.., తల్లిదండ్రులను పిలిచి కారణం అడిగారు. వేర్వేరు కారణాలు చెప్పిన తల్లిదండ్రులను మందలించి, పిల్లలను తప్పనిసరిగా పాఠశాలకు పంపాల్సిన బాధ్యతను ప్రతిఒక్కరూ తీసుకోవాలని సూచించారు. సమస్యలు ఏమున్న తన దృష్టికి తీసుకురావాలని కోరారు. కూటమి ప్రభుత్వంలో ఏ విద్యార్థి విద్యకు దూరం కాకుడదని, బడి వీడిన పిల్లలను పాఠశాలలో చేర్పించేందుకు భవిష్యత్తులో అన్నీ రకాల చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, టీడీపీ పట్టణ అధ్యక్షులు కొమెర దుర్గారావు, టీడీపీ నాయకులు మద్దిగపు చిన వెంకటరామిరెడ్డి, భాగం హనుమంతరావు, మద్దిగపు శ్రీనివాసరెడ్డి, మాచర్ల వాసు, వజ్రం నాయక్, శాంతి, రాజారత్నం, చిన్న అంజి, శ్యామ్ , ఉషా కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అనధికార లే అవుట్ల క్రమబద్ధీకరణ రుసుములపై 25 శాతం రాయితీ

## మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి**
**సిరిపురం మధుకర్ మే 6, 2026:**

అనధికార/అనుమతి లేని లే అవుట్ల నియమావళి క్రింద ప్రభుత్వ ఉత్తర్వులు 131 ప్రకారం రుసుములు, చార్జీల చెల్లింపులపై 25 శాతం రాయితీ కల్పించడం జరిగిందని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య ఒక ప్రకటనలో తెలిపారు. జూలై 31వ తేదీ వరకు అవకాశం కల్పించడం జరిగిందని, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్, జిల్లాలోని ఇతర మున్సిపాలిటీలు, గ్రామ పంచాయితీల పరిధిలో ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుదారులు నిర్ణీత గడువులోగా తమ ఎల్ ఆర్ ఎస్ రుసుము చెల్లించి 25 శాతం రాయితీ అవకాశాన్ని వినియోగించుకోవాలని, గడువు అనంతరం ఎటువంటి రాయితీ వర్తించదని



తెలిపారు. మంచిర్యాల జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్, బెల్లంపల్లి, క్యాతనపల్లి, చెన్నూర్, లక్షెట్టిపేట మున్సిపాలిటీల పరిధిలో 45 వేల 863 దరఖాస్తులు రాగా 5 వేల 97 దరఖాస్తులను ఆమోదించడం జరిగిందని, 1 వేయి 723 దరఖాస్తులను తిరస్కరించడం జరిగిందని, 39 వేల 43 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. జిల్లాలోని గ్రామపంచాయతీలలో 10 వేల 742 దరఖాస్తులు రాగా, 7 వేల 674 మంది దరఖాస్తుదారులకు రుసుము చెల్లింపు కొరకు లేఖలు జారీ చేయడం జరిగిందని, 2 వేల 402 దరఖాస్తుదారులు రుసుము చెల్లించగా 1 వేయి 58 మంది దరఖాస్తుదారులకు ప్రొసీడింగ్ జారీ చేయడం జరిగిందని తెలిపారు. దరఖాస్తుదారులు సంబంధిత మున్సిపల్ కార్పొరేషన్/మున్సిపల్ కార్యాలయం/గ్రామపంచాయతీ కార్యాలయాలలో సంప్రదించాలని, ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# రైస్ మిల్లర్లు దాన్యం దిగుమతి ప్రక్రియ వేగవంతం చేయాలి,

## మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి**
**సిరిపురం మధుకర్ మే 6, 2026:**

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు తరలించిన ధాన్యం దిగుమతి ప్రక్రియ త్వరగా పూర్తిచేయాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. బుధవారం మందమర్రి మండలం అందుగులపేటలోని వెంకటేశ్వర రైస్ మిల్లును సందర్శించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్( రెవెన్యూ) వి. రాములు మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో కొనుగోలు కేంద్రాల నుండి కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు తరలించిన ధాన్యాన్ని త్వరగా దిగుమతి చేసుకోవాలని తెలిపారు. ఒకరోజులో కనీసం 10 లారీల ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలని, అవసరం మేరకు హమాలీల సంఖ్య పెంపొందించుకోవాలని సూచించారు.





అనంతరం జైపూర్ మండలం టేకుమట్ల గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల తహసిల్దార్ వనజా రెడ్డి తో కలిసి సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టి త్వరగా మిల్లులకు తరలించాలని నిర్వాహకులకు సూచించారు. ప్రభుత్వం చేపట్టిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. రైతులు ధాన్యాన్ని నిబంధనల ప్రకారం కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, రైతుల సౌకర్యార్థం కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, నీడ, తూకం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు ఇతర సదుపాయాలు కల్పించాలని తెలిపారు. రైతు వివరాలను సిస్టం లో నమోదు చేసి ఆధార్ కార్డు ద్వారా వారి గుర్తింపును దృవీకరించాలని, రైతు భూమి విస్తీర్ణం, పండించిన ధాన్యం వివరాలను సరి చూడాలని, ధాన్యం నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండే విధంగా పరిశీలించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే పోస్టులను భర్తీ చేయాలి:-ఎనమల్ల నవీన్

**జనసముద్రం న్యూస్ మే 06: డిండి :-**

నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం పోస్ట్ కార్డ్ ఉద్యమాన్నీ చేపట్టారు.రైల్వే శాఖలోని ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను వెంటనే భర్తీ చేయాలని స్థానిక పోస్ట్ ఆఫీస్ లో పోస్ట్ కార్డులతో నిరసన తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అఖిల భారత యువజన సమాఖ్య నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు ఎనమల్ల నవీన్ హాజరై మాట్లాడుతూ రైల్వే శాఖలోని ఖాళీగా ఉన్నా 2.75 లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని పోస్ట్ కార్డుల ద్వారా కోరుతూ ప్రధానమంత్రి మోదీకి చేరేలా పంపుతున్నట్లు పేర్కొన్నారు.రైల్వేలో పోస్టులు ఖాళీగా ఉన్నప్పటికీ నియమాకాలు చేపట్టడం లేదు,అదే సమయంలో 2 శాతం ఉద్యోగాల కోత నిర్ణయం యువతకు అన్యాయమని అఖిల భారత యువజన సమాఖ్య పక్షాన తెలియజేస్తున్నామన్నారు.ఆర్ఆర్బి ఫలితాలను తక్షణమే విడుదల చేయాలని,ఉద్యోగాల కోత నిర్ణయాన్ని రద్దు చేయాలని,యువతకు మెరుగైన




ఉపాధి అవకాశాలు కల్పించాలి డిమాండ్ చేశారు. లేదంటే దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని వారన్నారు.లెటర్లన్ని ప్రధానికి చేరేలా పంపించాలని పోస్ట్ ఆఫీస్ అధికారికి అందజేసి కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల కోశాధికారి నాయక్ మధుకర్,ఎండీ ఆదిల్,బుషిపాక గోవర్ధన్,కళ్లెం సిద్ధు,శశివరన్,రజినీకాంత్,కొండల్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంకొండ సాయి శ్రీనివాస్ ధర్మపత్ని కావ్య వివాహ మహోత్సవ సందర్భంగా అన్నప్రసాద భోజనాల పంపిణీ

## శ్రీ వాసవి సేవ అన్నప్రసాద కమిటీ పర్యవేక్షణలో

**జనసముద్రంన్యూస్, కారంపూడి, మే 6:**

పల్నాడు జిల్లా కారంపూడి పట్టణంలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద గత 22 నెలల నుంచి అన్న ప్రసాద భోజనాల పంపిణీ కార్యక్రమం లో భాగంగా బుధవారం అన్న ప్రసాద భోజనాల పంపిణీకి బెల్లంకొండ సాయి శ్రీనివాస్ ధర్మపత్ని కావ్య వివాహ మహోత్సవ సందర్భంగా అన్నప్రసాద భోజనాలకు సహకరించిన వారు బెల్లంకొండ సురేష్( సినీ నిర్మాత) ధర్మపత్ని పద్మావతి కుమారుడు గణేష్ బాబు సహకారం అందించారు, ఈ నారాయణ సేవా కార్యక్రమంలో శ్రీ వాసవి సేవ అన్న ప్రసాద కమిటీ ఫౌండర్ భవిరిశెట్టి రామారావు, చింతపల్లి వాస్తవ్యులు పంగులూరి సాంబశివరావు (శివుడు), అన్నప్రసాద మహిళా కమిటీ సభ్యులు చిన్ని అనంతలక్ష్మి, గుండా మహేశ్వరి, ఆతుకూరి అంజని, మద్దు హైమావతి, కజ్జం రామలక్ష్మి,



కోట వరలక్ష్మి, ఊటుకూరి వెంకాయమ్మ, భాను తేజ, తదితరులు ఈ నారాయణ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# చలివేంద్రాలను ప్రారంభించిన జూలకంటి..!






**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,మే 06**

పట్టణంలోని రింగ్ రోడ్డులో రవితేజ హాస్పటల్ సౌజన్యంతో, బస్టాండ్ సెంటర్ నందు టీడీపీ యువ నాయకులు షేక్.మోసిన్ ఆధ్వర్యంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు నూతనంగా ఏర్పాటు చేసిన రెండు చలివేంద్రాలను ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి బుధవారం ప్రారంభించారు.

సామాజిక సేవా కార్యక్రమాలను బాధ్యతగా తీసుకుని సేవలు అందిస్తున్న దాతలను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు దుర్గి ఎంపీడీవో కార్యాలయంలో ప్రజాదర్బార్..!

**జన సముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి మే 06**

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఉదయం 10.30 నిమిషాలకు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో ప్రజాదర్బార్ నిర్వహించబడుతోంది. నియోజకవర్గ స్థాయి అధికారుల సమన్వయంతో నిర్వహించే ఈ ప్రజాదర్బార్ కార్యక్రమంలో ప్రజా సమస్యలను అర్జీల రూపంలో నేరుగా ఎమ్మెల్యే స్వీకరించి పరిశీలిస్తారని, ప్రతిఒక్కరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగపరుచుకోవాలని శాసన సభ్యుల వారి కార్యాలయం బుధవారం ఓ ప్రకటనలో కోరింది.




# పిడుగు పడి గొర్రెల కాపరి మృతి



**నెల్లూరు, మే 6, జనసముద్రం జిల్లా ప్రతినిధి**

తిరుపతి జిల్లా, పెళ్లకూరు మండల పరిధిలోని శిరసానంబేడు గ్రామంలో బుధవారం పిడుగు పడి గొర్రెల కాపరి మృతి చెందిన సంఘటన జరిగింది. వివరాల మేరకు శిరసనంబేడు గ్రామానికి చెందిన సంచి సిద్ధార్థ (48) తనకు ఉన్న గొర్రెలను మేత కొరకు ఆ గ్రామ పొలాల్లో మేపుకుంటున్నాడు. ఉన్న ఫలంగా వాతావరణంలో మార్పు సంభవించి చేతులు మధుర వర్షం పడుతూ ఉన్న సమయంలో ఒక్కసారిగా ఆకాశంలో మెరుపు రావడం, క్షణాల్లో సిద్ధార్థ ఉన్న అతి సమీపంలో పిడుగు పడడంతో అక్కడికక్కడే కుప్పకూలి మృతి చెందాడు. చనిపోయిన సిద్ధార్థ కు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. గొర్రెల పెంపకం పైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నాడు. ఒక్కసారిగా ప్రమాదవశాత్తు పిడుగుపాటుకు గురై మృతి చెందడంతో ఆ కుటుంబంలో విషాదఛాయలు అలముకున్నాయి. ఈ సమాచారం తెలిసిన వెంటనే పోలీసులు కూడా సమాచారం సేకరించి కేసు నమోదు చేశారు.

# నారాయణ ఇంజినీరింగ్ కాలేజ్ ప్రొఫెసర్ కి ప్రతిష్టాత్మక అవార్డు ప్రదానం..

**నెల్లూరు, మే 6, జనసముద్రం జిల్లా ప్రతినిధి**

గూడూరు లోని నారాయణ ఇంజినీరింగ్ కళాశాల లో ఎలక్ట్రికల్ విభాగానికి చెందిన ప్రొఫెసర్, హెడ్ మరియు అంతర్గత నాణ్యత హామీ సెల్ కోఆర్డినేటర్ డా. కె. పి. ప్రసాద్ రావు ఐ ఆర్ ఎస్ డి విశిష్ట రీసెర్చ్ ఇంపాక్ట్ అవార్డు 2026 " ను అందుకున్నారు. ఈ పురస్కారం ఆయన ఎలక్ట్రిక్ పవర్ సిస్టమ్స్ పై చేసిన విశిష్టమైన పరిశోధనా సేవలకు గాను లభించింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డా. కె. విశ్వక్ సేన రెడ్డి , మేనేజ్మెంట్ సెక్రటరీ, డీన్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మరియు అన్ని విభాగాల అధిపతులు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఆయన సాధన కళాశాలకు గౌరవాన్ని పెంచడమే కాకుండా అధ్యాపకులు మరియు విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తోందని కొనియాడారు.






# స్వచ్ఛపథం విజయవంతం.

**జన సముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం**
**ప్రతినిధి సుబ్రహ్మణ్యం. మే.06.**

మండలంలోని గ్రామాల్లో ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులతో కలిసి స్వచ్ఛ పథం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించి విజయవంతం చేశారు. మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం దగ్గర నుండి సింగలూరు రోడ్డు వరకు స్వచ్ఛ పథం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి బుధవారం ఈ కార్యక్రమం వియజయవంతంగా పూర్తి చేయాలనీ ఈ కార్యక్రమంలో ఎటువంటి ఇబ్బందులు ఎవరికి జరగకుండా జాగ్రత్త వహించాలని పంచాయతీ గ్రామ కార్యదర్శి ఏజేఎల్ నరసింహారావు, సిబ్బందిని ఎంపీడీఓ ఇమ్రాన్ ఆదేశించారు.

# శేషాద్రిరావు ఇంజినీరింగ్‌లో నైపుణ్యాభివద్ధి శిక్షణ.


జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం.మే.06.

శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాలలో అకాడమిక్ స్ట్రెంగ్ధనింగ్ అండ్ అడ్వాన్స్మెంట్ విభాగం ఆధ్వర్యంలో కళాశాల అధ్యాపక వర్గానికి గురువారం నైపుణ్యాభివద్ధి కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు ఆ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.కరుణకుమార్ బుధవారం తెలిపారు. అధ్యాపకుల బోధనా నైపుణ్యాలను మెరుగు పరచడమే లక్ష్యంగా 'బోధనా విధానాలు మరియు ఫలితాధారిత విద్యా విధానాల ద్వారా విద్యను మెరుగుపరచడం నూతన జాతీయ విద్యా విధానం 2020' అను అంశంపై అధ్యాపకుల నైపుణ్యాభివద్ధి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆయనతో పాటు డైరెక్టర్ డాక్టర్ పి సిద్దయ్య, అకాడమిక్ స్ట్రెంగ్ధనింగ్ అండ్ అడ్వాన్స్మెంట్ విభాగం డైరెక్టర్ డాక్టర్ ఎం కామరాజులు చెప్పారు. ఈ కార్యక్రమానికి వక్తలుగా ఐఐటి మద్రాస్ నుండి పూర్వ ప్రొఫెసర్ ఎన్ శివ ప్రసాద్, ఐఐటి భువనేశ్వర్ నుండి పూర్వ డైరెక్టర్ ప్రొఫెసర్ ఆర్ వి రాజా కుమార్, ఐఐటి తిరుపతి నుండి డైరెక్టర్ ప్రొఫెసర్ కె ఎన్ సత్యనారాయణ, ఐఐటి ఢిల్లీ నుండి పూర్వ డైరెక్టర్ ప్రొఫెసర్ వి ఎస్ రాజు విచ్చేయనున్నారని ప్రిన్సిపాల్ తెలిపారు. ప్రస్తుత కాలంలో విద్యార్థుల సమగ్ర అభివద్ధికి అధ్యాపకుల పాత్ర అత్యంత కీలకం మరియు విశ్వసనీయమైనదనీ, కేవలం పాఠ్యపుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా ప్రాక్టికల్ నైపుణ్యాలను, విశ్లేషణాత్మక మరియు పరిశీలనాత్మక ఆలోచన ధోరణులను పెంపొందించే విధంగా బోధన జరగాలన్నారు.



తదనుగుణంగా కళాశాల అధ్యాపకులకు ఆధునిక బోధనా విధానాలు, సాంకేతిక వినియోగం, ఫలితాధారిత విద్య, తదితర అంశాలపై శిక్షణ మరియు నూతన జాతీయ విద్యా విధానం 2020పై ప్రత్యేక అవగాహనను ఈ కార్యక్రమంలో అందివ్వనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కళాశాల అకాడమిక్ అండ్ స్ట్రెంగ్ధనింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎం కామరాజు సమన్వయకర్తగా ఉన్నారని అన్నారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ పి సిద్దయ్య, ప్రిన్సిపాల్ డాక్టర్ బుర్రా కరుణ కుమార్, యాజమాన్య సలహాదారు డాక్టర్ పి రవీంద్ర బాబు, పి జి సి ఆర్ డి డైరెక్టర్ డాక్టర్ జి వి ఎస్ ఎన్ ఆర్ వి ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ పి కోదండ రామారావు, డాక్టర్ ఎం ఆర్ సి హెచ్ శాస్త్రి తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే.. మృతి చెందిన కార్యకర్త కుటుంబానికి ఆర్థిక భరోసా.



జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మే 6 ద్వారకాతిరుమల ప్రతినిధి.

గోపాలపురం మండల పెద్దగూడెం కాలనీకి చెందిన కోరపాటి ధర్మ శేఖర్ (45) అనారోగ్య సమస్యలతో మృతి చెందడం స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. కుటుంబ భారాన్ని మోస్తున్న ధర్మ శేఖర్ అకాల మరణంతో ఆ కుటుంబం ఒక్కసారిగా వీధిన పడింది. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న సదరు కుటుంబాన్నిఆదుకునేందుకుస్థానికప్రజాప్రతినిధులు, నాయకులు మానవత్వంతో ముందుకు వచ్చారు.

బాధిత కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న గోపాలపురంశాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు, తక్షణమే స్పందించి తన వంతు సహాయంగా రూ. 25,000/- నగదును బుధవారం రాత్రి అందజేశారు. ఎమ్మెల్యేతో పాటు గోపాలపురం టౌన్ నాయకులు కూడా తమ ఉదారతను చాటుకున్నారు. వారంతా కలిసి సేకరించిన రూ. 50,000/- మొత్తాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. మొత్తంగా రూ. 75,000/- ఆర్థిక సాయాన్ని అందించి ఆ కుటుంబానికి కొండంత అండగా నిలిచారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, డబ్బు కంటే కూడా క్లిష్ట సమయంలో "మేమున్నాం" అనే భరోసా కల్పించడమే ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. మనిషి కష్టంలో ఉన్నప్పుడు తోటి మనిషి అండగా నిలవడమే నిజమైన మానవత్వమని ఈ ఘటన మరోసారి నిరూపించింది.

ధర్మ శేఖర్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు ,కాలనీ వాసులు పాల్గొన్నారు.

## కణితిపై కుక్కల దాడి



ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మే 6:

ఒంటిమిట్ట మండలం సాలాబాద్ క్రాస్ రోడ్డు వద్ద బుధవారం కణితిపై కుక్కల దారి జరిగింది. దాహార్తితో ఒంటిమిట్ట చెరువు వైపు వచ్చిన కణితిపై సుమారు 6 కుక్కలు దాడి చేశాయి.

ఈ దాడిలో కణితికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న ఒంటిమిట్ట అటవీ సిబ్బంది కణితిని రక్షించి స్థానిక పశువైద్యశాలలో చికిత్స అందించారు. అనంతరం ఫారెస్ట్ కార్యాలయానికి కణితిని తరలించారు.

## బాలాజీ నగర్ లో ఏర్పాటు చేసిన వేసవి ఉచిత బేస్ బాల్ శిక్షణా శిబిరం

## యం. మౌనిక కు అభినందనలు





జనసముద్రంన్యూస్, పీఏపల్లి మండలం, నల్గొండ జిల్లా, మే 6 ;

పీఏపల్లి మండలం లోని బాలాజీనగర్ లో వేసవి ఉచిత బేస్ బాల్ శిక్షణా శిబిరం ను యం.మౌనిక కృషి తో ఏర్పాటు చేయటమైనది. ఈ సందర్భంగా ఆమెకు అభినందనలు తెలిపారు. ఎస్ఐ తన చేతుల మీదుగా ఈ వేసవి ఉచిత బేస్ బాల్ శిక్షణా కార్యక్రమం ను ప్రారంభించారు. బేస్ బాల్ శిక్షణా శిబిరం ఏర్పాటుకు కృషి చేసిన యం.మౌనికను, ఆమె తల్లిదండ్రులను, ఎస్ఐ ను శాలువాలతో ఘనంగా సత్కరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో యం.రామకృష్ణ మరియు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మక్కల కొనుగోళ్లను మరింత వేగవంతం చేయాలి

## హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్ రవి



ఎల్కతుర్తి మే 06(జనసముద్రం)

హనుమకొండ జిల్లా మక్కల కొనుగోళ్ల ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రాలలోని వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో మక్కల కొనుగోలు కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ సందర్శించారు. మొక్కల కొనుగోలు ప్రక్రియను గురించి నిర్వాహకులను, అధికారులను అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రవి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రానికి వచ్చిన మక్కలను కొనుగోలు చేయాలని, గన్నీ సంచులు అందుబాటులో ఉంచాలని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్లు ప్రసాద రావు, సురేష్ కుమార్, మార్క్ ఫెడ్ డీఎం శ్రీదేవి, సివిల్ సప్లై కార్పొరేషన్ మేనేజర్ మహేందర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.







Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram